ఆంధ్రపత్రిక

THE ANDHRA PATRIKA - MADRAS. సంపుటం 42. సంచిక 156 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 5-9-1955 Reg. No. M. 1118 6 పేజీలు 1 అణా.

ఏజన్సీప్రాంతాల అభివృద్ధికి 18 నీటిపనర్ల ఏర్పాటు

దేశాభివృద్ధికి నిజాం విరాళమేమీ ఇవ్వలేదు

చివరకు ఒక్క భవనమైనా వదులుకోలేదని మంత్రి ప్రకటన

సికింద్రాబాదు, సెప్టెంబరు 4 : అభివృద్ధి కార్యక్రమాలకు ఉదారంగా విరాళాలు ఇవ్వవలసిందిగా రాజప్రముఖ్‌లకు ప్రధాని శ్రీ నెహ్రూ ఇటీవల చేసిన విజ్ఞప్తి పర్యవసానంగా నిజాం ఏ భవనాలేమీ విరాళంగా ఇవ్వలేదనీ, భరణంలో కొంత తగ్గించుకోలేదనీ హైదరాబాదు శాసనసభలో ఉపమంత్రి శ్రీ బి. జి. గాధే చెప్పారు.

రూ. 50 లక్షలు భరణంగానూ, తన ఆస్తిని ప్రభుత్వానికి స్వాధీనం చేసినందుకు మరో రూ. 50 లక్షలూ, నిజాంకు లభిస్తున్నవనిగూడా శ్రీ గాధే చెప్పారు. 1954 ఏప్రిల్ నిజాం తన భరణం సొమ్ములో నుంచి రూ. 25 లక్షలు ఇదులు ఇస్తున్నారని తెలియజేశారు.

గుడ్డల మిల్లులలో కొత్తపద్ధతులు

కాంకేడ్, వరంగల్లు, హైదరాబాద్ లలోని వస్త్రాల మిల్లులలో కొత్త యంత్రాలను నెలకొల్పి కొత్త పద్ధతుల ప్రకారం జరుపుతున్నారని కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ రాజలింగం చెప్పారు. "పరిశ్రమలను క్రమబద్ధం చేయడం వల్ల పని బాగా జరుగుతుంది. కార్మికుల శక్తి సామర్థ్యాలకు చెరుపేమీ కలగదు. ఈ కేంద్రాలలో కార్మికులకు ఆరోగ్య సౌకర్యాలను ఏర్పాటు చేశారు. వస్త్రాల మిల్లుల పనివారల...

...కోవడం న్యాయంకాదు. గోవాసమస్య పరిష్కారానికి గట్టిచర్య తీసుకోవాలి తప్పదు. హత్యలుచేసే వారితో సహజీవనం సాధ్యంకాదు. శాంతి విధానానికే అంటిపెట్టుకు కూర్చుంటూ ముసడం వాంఛనీయం కాదు.

"అంతర్జాతీయ కుట్రలకు గోవా స్థావరమవుతున్నది. కనుక పోర్చుగీస్ సామ్రాజ్య వాదాన్ని తుదముట్టించడానికి వెంటనే గట్టి చర్య తీసుకోవడ మవసరం. ఆసియాలో సామ్రాజ్యవాదాన్ని తుదముట్టించడానికి సహాయపడాలంటే గోవా సమస్య పరిష్కారానికి గట్టి చర్య తీసుకోవాలి."

అనధికార తీర్మానాలకు కేటాయించబడిన మరో రోజున ఈ తీర్మానంపై తిరిగి చర్చ కొనసాగుతుంది.

ప్రభుత్వం పరిశీలిస్తున్న పథకాల వివరాలు

రు. 30 లక్షలఖర్చు చేస్తేనాల్గువేల ఎకరాలు సాగు అయ్యే అవకాశం

కర్నూలు, సెప్టెంబరు 4. రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి సుమారు 18 నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మించే విషయం ఆంధ్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నారు.

కాడికొండ గడ్డకు మంగళాపురంవద్ద లక్షరూపాయల ఖర్చుతో ఆనకట్ట ఒకటి నిర్మించే ప్రతిపాదన ప్రభుత్వం ఆలోచనలో ఉన్నది. ఈ ఆనకట్ట నిర్మాణం వల్ల ఇప్పుడు సాగవుతున్న 200 ఎకరాలకు ఉపయోగకరంగా ఉంటుంది; మరో 800 ఎకరాలు కొత్తగా సాగులోకి వస్తవి.

కొరెంగడ్డకు కొరెంవద్ద రూ. 40 వేల ఖర్చుతో ఆనకట్ట కట్టే మరో ప్రతిపాదన ఉన్నది. ఈ ఆనకట్టవల్ల ఇప్పుడు సాగవుతున్న 40 ఎకరాలకు ప్రయోజనం కలుగుతుంది. మరో 200 ఎకరాలు కొత్తగా సాగులోకి రాగలవు.

వనజగడ్డకు చీమలగెడ్డవద్ద రూ. 80 వేల ఖర్చుతో ఆనకట్ట కట్టించే ప్రతి...

...సాగవుతున్న 200 ఎకరాలకు ఉపయోగంగా ఉంటుంది. మరో 300 ఎకరాలు కొత్తగా సాగులోకి వస్తవి.

గోముఖీ నదికి ఆనకట్ట

గోముఖీనదికి రూ. 1 లక్ష 10 వేల ఖర్చుతో ఆనకట్ట నిర్మిస్తే ఇప్పుడు సాగులో ఉన్న వంద ఎకరాలకూ కొత్తగా మరో వెయ్యి ఎకరాల ఆయకట్టుకూ నీళ్ళు అందుతవి.

విశాఖజిల్లాలో పథకాలు

విశాఖపట్టణం జిల్లాలో ఈ క్రింది పథకాలను గురించి ఆంధ్రప్రభుత్వం శ్రద్ధగా ఆలోచిస్తున్నారు. ...

తూర్పుగోదావరిజిల్లా పథకాలు

(6 వ పేజీ చూడుడు)

పోర్చుగీస్ నౌకలకు సౌకర్యాల నిరాకరణ

భారత ప్రభుత్వ నిర్ణయం

ఉత్తరాఫ్రికాలో ఫ్రాన్సు దౌర్జన్యాలు

అరబ్ రాజ్యాలు అంక్షలు వేయాలని అభ్యర్థన

గోవా ఉద్యమానికి లండన్ సభ సమర్థన

వినోబాజీ యాత్రకు ఏర్పాట్లు

భూదాన కార్యకర్తల నిర్ణయాలు

(2 వ పేజీ చూడుడు)

ఆదాయాలను పరిమితం చేయాలని కాంగ్రెసు సంకల్పం

గోవా విషయంలో ప్రభుత్వ విధానాల సమర్థన

భాషారాష్ట్రాలపై చర్చలకు వచ్చేనెలలో కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4 : ద్వితీయ పంచవర్ష ప్రణాళికపై అఖిలభారత కాంగ్రెసుసంఘం విచారణ బృందం సమర్పించిన నివేదికను నేటి ఉదయం కాంగ్రెసుసంఘం చర్చించి కార్యవర్గానికి నివేదించాలని నిశ్చయించింది. నివేదికలోని సిఫార్సులను అంగీకరించకపోయినా, మొత్తంమీద బాగానే వున్నట్లు అందరూ అభిప్రాయపడుతున్నారు.

నివేదికాంశాలు

గోవా సమస్య

రాబోయే నెలలో భాషారాష్ట్రాల చర్చ

ఎన్నికల సంఘం

(6 వ పేజీ చూడుడు)

కొరియా పర్యవేక్షణ దళాలు

సిబ్బంది తగ్గింపు

సియోల్, సెప్టెంబరు 3 : కొరియా తటస్థ సంఘానికి చెందిన పర్యవేక్షణ దళాలను దక్షిణ కొరియాలో రెండు ...

బ్రాహ్మణీనది వరద

కలకత్తా-మద్రాసు రైలుకు అవరోధం

కటక్, సెప్టెంబర్ 4 : జెనాపూర్ దగ్గర బ్రాహ్మణీనదికి ప్రమాదం కలిగించే మట్టానికి 8 అడుగులు పైగా మొత్తం 695 అడుగులవరకూ నిన్న సాయంకాలం వరద వచ్చింది. ఆ వరదవల్ల నదికట్ట రెండుచోట్ల తెగిపోయినట్లు చేడిక్కడకు వార్తలు వచ్చినవి. జెనాపూర్ దగ్గర రైలు వంతెనమీదుగా నీళ్లు ప్రవహిస్తున్నవనీ, అందువల్ల కలకత్తా-మద్రాసు మార్గాన రైళ్లు అక్కడ నిన్న సాయంత్రంనుంచీ స్తంభించిపోయినవనీ ఆ వార్తలవల్ల తెలుస్తున్నది.

ఆర్థికమంత్రి శ్రీ రాధానాథ్ రథ్ సిబ్బంది కొంతతోనూ, కొన్ని టపాపావురం పిట్టలతోనూ నేటి ఉదయం జెనాపూరుకు బయలుదేరారు.

వాల్తేరునుంచి మెయిలు

గోవాలో 40 అరెస్టులు

సైనికులలో తిరుగుబాటు భావం

గోవా సరిహద్దు, సెప్టెంబరు 3 : ఆగస్టు 15 సమూహం సత్యాగ్రహం జరపడానికి కొద్దిగా ముందు గోవాలో ఒక సంఘటన జరిగింది. సత్యాగ్రహులను అవమానించడానికీ వాళ్లని కాల్చడానికీ, ముగ్గురు పోర్చుగీసు సైనికులు ఒక ప్రత్యేక రక్షణ పోలీసు నిరాకరించారు. ఈ ముగ్గురు సైనికులని గోవా అధికారులు అరెస్టుచేసి కాగా బాధి ఉన్న పళంగా వెంటనే పోర్చుగల్‌కు ఒక నౌకలో పంపించి వేశారు. పోలీసును తర్వాత జైల్లో పెట్టారు.

గోవా జాతీయ కాంగ్రెసు ద్వారా యీ విషయం తెలిసింది. రహస్య జాతీయోద్యమానికి చేయూతనిస్తున్నారన్న అనుమానంపై గత 15 రోజులలోను 40 మందిని అరెస్టు చేశారట.

గోవాలో బియ్యం మినహా మిగతా వాటన్నిటి ధరలు రెండు, మూడు రెట్లు పెరిగిపోయాయట.

తిరిగీ సుభద్రా బాయ్ సత్యాగ్రహం

అక్షరాలా రక్షారాణం

వరదబాధితులకు ప్రభుత్వ సహాయం

విజ్ఞప్తులపై ఎక్కడికక్కడే మంత్రిచే మంజూరు

శింగవరం సమీపంలోని మెట్ట ప్రాంతం ఇళ్ల స్థలాలుగా ఇప్పించమని ఆదేశం

నిడదవోలు తాలూకా

గాజా సరిహద్దులలో తిరిగి యుద్ధప్రజ్వలన

ఇరువైపులా 100 మంది మరణం

టెండరు నోటీసు

గుంటూరు జిల్లా తాడికొండ పంచాయితీబోర్డులో 1955-56 సంవత్సరమునకు ఈదిగువ వివరించిన పనులు చేయుటకు ది 12-9-55 వ తేదీ సాయంకాలము 4 గంటలలోగా టెండరు షరతులకు లోబడి సీలు వేసిన టెండర్లు పంచాయితీబోర్డు యగ్జిక్యూటివ్ ఆఫీసరు వద్దకు పంపవలెను. టెండరుతోపాటు డిపాజిట్టు చెల్లించవలెను.

- 1. మరమ్మతు రు 3750/-ఎస్టిమేటు — రు 190/-
- 2. మరమ్మతు రు 510-ఎస్టిమేటు
- 3. మరమ్మతు రు 3675/-ఎస్టిమేటు — రు 190/-

శ్రీపురపనేని వెంకటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు యగ్జిక్యూటివ్ ది 2-9-1955 తాడికొండ పంచాయితీ.

ప్రకటన

"1954-55—ఆంధ్ర రాష్ట్ర ... కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ అండ్ ప్రింటింగ్ (ఆంధ్ర), 366, మద్రాసు-14.

"జాతక ఫలము" (తెలుగు)

వేలం నోటీసు

... 24-9-55 తేదీన ఉదయం 10-30 గంటలకు వేలం ద్వారా అమ్మబడును. వివరములకు: మద్రాస్, మద్రాసు-1, వారికి వ్రాయండి.

ఆకాశవాణి

మంగళవారం, సెప్టెంబరు 6

విజయవాడ

ఉ॥ 6-30 స్వాగతం. 6-30 ప్రసార విశేషాలు 7-0 తెలుగు వార్తలు. 7-15 ...

తూర్పుపాకిస్థాన్ కాందిశీకులు

గత ఎన్నికల భత్యాఖర్చులు

ప్రభుత్వం ఇంకా ఇవ్వలేదట

కొండ్రాజుపేట, సెప్టెంబరు 4: శ్రీ అరసాడ ధర్మారావు ఇలా వ్రాస్తున్నారు: 1955 ఫిబ్రవరి నెలలో జరిగిన ఆంధ్ర శాసనసభ ఎన్నికల సందర్భంలో ప్రభుత్వ ప్రత్యేకోద్యోగులతో పాటు ప్రాథమిక పాఠశాలోపాధ్యాయులు కూడా శక్తి వంచన లేకుండా ఎన్నికల విధులలో పనిచేశారు. కాని ప్రయాణ భత్యాలు ...

అఖిల భారత హరిజన మహాసభ

మలయా కమ్యూనిస్టులకు క్షమాదానం

ప్రధాని సూచనకు బ్రిటిష్ మంత్రి సమ్మతి

శ్రీ శ్రీ శ్రీ ఏ. వి. జయరామన్

పట్టణాల్లో హరిజన నివాసాలు

శ్రీ సంజీవయ్య వాగ్దానం

భీమవరం, సెప్టెంబరు 2: "మురికిపేటల నిర్మూలన పథకం కింద రాష్ట్రప్రభుత్వం హరిజనులకు కొంత సహాయం చెయ్యగలదు. అంతకుమించి పురపాలక సంఘాలలో ఉన్న వారికి రాష్ట్రప్రభుత్వం సహాయం చెయ్యలేదు" అని ఆంధ్రరాష్ట్ర సహకారమంత్రి డి. సంజీవయ్యగారు ఇక్కడ హరిజనుల విజ్ఞప్తికి సమాధానం ఇస్తూ చెప్పారు.

సహకారమంత్రి, హరిజనవాడ సందర్శించారు. ...

మరొక బందిపోటుపై మూడురాష్ట్రాల చర్య

ఎర్రకాలువ ప్రాజెక్టు నిర్మాణం

నందమూరులో రెవిన్యూమంత్రి ప్రకటన

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 4: ఎర్రకాలువ ప్రాజెక్టు నిర్మాణాన్ని రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చారని నందమూరులో నిన్న జరిగిన సభలో రెవిన్యూమంత్రి కల్లూరి చంద్రమౌళి గారు చెప్పారు.

శాసన సభ్యులు శ్రీ ... రాజు, ...

2 వేల ఎకరాలు జలమయం

రెండు వేల ఎకరాల భూమి జలమయమైపోయిందని దువ్వ గ్రామంలో మంత్రికి రైతులు విజ్ఞప్తి చేశారు. ...

నందమూరు అక్విడక్టు

హిందూస్థాన్ గృహనిర్మాణ కర్మాగారం

పన్నుల భారం తప్పదు

అభివృద్ధికి అది అవసరమని శ్రీ నెహ్రూ

ఉపాధ్యాయుల నియామకం

హైకోర్టులో దరఖాస్తు దాఖలు

రాజకీయ పార్టీలకు కంపెనీల విరాళాలు

లోక్ సభలో చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3: వ్యాపార సంస్థలు రాజకీయ పార్టీలకు విరాళాలివ్వటాన్ని అరికట్టాలని నేడు లోక్ సభలో ప్రతిపక్ష సభ్యులు చేసిన ప్రయత్నం నిష్ఫలమయింది.

మంత్రులతో కానీ, రాజకీయ పార్టీలతో కానీ, ఆపార్టీల నాయకులతో కానీ సంబంధం ఉన్న ఏ సంస్థకయినా, ఏ వ్యాపార కంపెనీకూడా, ...

ధర్మసంస్థలకు విరాళం పరిమితి హెచ్చింపు

9 కుటుంబాల చేతుల్లో దేశ ఆర్థిక సంపద

ఢిల్లీకి ఈజిప్టు ఉపప్రధాని రాక

క్రీడారంగం

రైల్వేల ఫుట్ బాల్

ఫైనల్సులో దక్షిణ రైల్వే గెలుపు

ఖరగ్ పూర్, సెప్టెంబర్ 3: నేడిక్కడ అంతర్ ప్రాంతీయ రైల్వేల ఫుట్ బాల్ టూర్నమెంటు ఫైనల్సులో దక్షిణ రైల్వే పశ్చిమ రైల్వేను 2 గోలులతో ఓడించి (2-0), కప్ సాధించింది. 1945 లో ఈ కప్పు ఏర్పాటు చేసిన తరవాత 1951 లో ఒకసారి దక్షిణ రైల్వే దీనిని సాధించింది.

దక్షిణరైల్వే—కుప్పుస్వామి (గోలర్), ముల్లిక్ (రైట్ బాక్), స్వామి (లెఫ్ట్ బాక్), రంగస్వామి (రైట్ హాఫ్), ... (సెంటర్ హాఫ్), ... (లెఫ్ట్ హాఫ్), శంకర్ సింగ్ (రైట్ అవుట్), సంగరాజ్ (రైట్ ఇన్), ... (సెంటర్ ఫార్వర్డ్), ... (లెఫ్ట్ ఇన్), సుబ్రమణ్యం (లెఫ్ట్ అవుట్).

సాయుధబలాల ఫుట్ బాల్

పశ్చిమ జర్మనీపై భారత హాకీజట్టు గెలుపు

చైనాకు భారత వాలీబాల్ జట్టు

వినోబా భావే యాత్రకు సన్నాహాలు

(1 వ పేజీ తరువాయి)

ప్రకాశం గార్లతో ఒక ఉపసంఘం నియమించారు.

పాదయాత్రలు జరపడానికి ప్రతి జిల్లాలోను, ఈ క్రిందివారిని ఏర్పాటు చేశారు.

శ్రీకాకుళం: ... మూర్తి, ... కృష్ణమూర్తి, ... నారాయణగార్లు, విశాఖపట్టణం: ... వీరభద్రస్వామి, ... సన్యాసిరావుగార్లు.

తూర్పుగోదావరి: శ్రీమతి ...

నూజివీడు చెడుగుడు పోటీలు

ఆంధ్రరాష్ట్ర వాలీబాల్ పోటీలు

ఒంగోలు పురపాలన

పార్టీల మూలంగా ఇబ్బందులు

ఒంగోలు, సెప్టెంబరు 3 "ఒంగోలు పురపాలక సంఘ నిర్వహణ ఇంకా బాగా అభివృద్ధి చెందాలి, ఈ పురపాలక సంఘంలో ఉన్న పార్టీలవల్ల పరిపాలన నిర్వహణకు ఇబ్బందులు కలుగుతున్నాయి. మంచినీటి సరఫరా, మురుగునీటి పారుదల, దుమ్ములేని రోడ్ల నిర్మాణము పురపాలక సంఘ భవన నిర్మాణము, మొదలైన సౌకర్యాలు కలిగించాలి" అని ఒంగోలు పురపాలక సంఘం 1952-54 సంవత్సరాల పరిపాలన నివేదికపై ఆంధ్ర ప్రభుత్వం సమీక్ష చేశారు.

సమీక్షలో ఇంకా ఈ క్రింది ముఖ్య విషయాలు ఉన్నాయి. "పురపాలక సంఘ పర్యవేక్షణలో ఉన్న రెండు హైస్కూళ్లలోను పై ఫారాలు కలిపి వేయడంవల్ల పురపాలకసంఘం కొంత ఖర్చు తగ్గించుకోవచ్చును. ఈ రెండు హైస్కూళ్లు దగ్గరగా ఉండటంవల్ల ఈ అవకాశం ఉంది. దీపాలు ఇంకా ఎక్కువ చెయ్యవలసిందని పూర్వపు సమీక్షలో తెలియజేసినా ఈ విషయంలో చర్య లేవీ తీసుకోలేదు. రోడ్ల అభివృద్ధిలో సంఘం చేసిన మొత్తం నికరపు సంవత్సరం [illegible]

కర్నూలు జిల్లాలో ఆరోగ్యస్థితి

[illegible]

సబర్బన్ రాష్ట్రపతి సందర్శించుమనే అవకాశం

[illegible]

ప్రభుత్వం పార్కగ్రంథాలు ప్రకటించరాదని తీర్మానం

[illegible]

హైదరాబాదులో శ్రీ త్రివేది

[illegible]

విద్యావంతుల్లో నిరుద్యోగ నివారణకు ప్రణాళిక

సహకార కార్యక్రమాలు పారిశ్రామిక శిక్షణ శిబిరాలు ఏర్పాటుచేసే ఆలోచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3 కేవలం విద్యావంతుల్లో నిరుద్యోగాన్ని తొలగించేందుకు 150 నుంచి 200 కోట్ల వరకూ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కేటాయించబడుతుందని ప్లానింగుమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అఖిలభారత కాంగ్రెస్ సభ్యులకు ఒక నివేదికలో తెలియజేశారు. ఈ ధనాన్ని నిరుద్యోగులకు భరణాలరూపంలో ఇవ్వరనీ, దేశంలో ఉత్పత్తినీ, ఉత్పత్తి అవకాశాలనూ పెంచటానికి వినియోగించబడుతుందనీ శ్రీ నందా తెలియజేశారు.

[illegible]

సహకారోద్యమ ప్రాధాన్యం

[illegible]

పనిచూపించే కేంద్రాలు

[illegible]

పరిశ్రమల్లోనే శిక్షణ ఇవ్వాలి

[illegible]

ద్వితీయ ప్రణాళికకూడా పరిస్థితిని మార్చలేదు

[illegible]

పైప్రెస్ జాతీయ ఉద్యమం

బ్రిటిష్ పోలీసు స్టేషన్‌పై దాడి

నికోసియా, సెప్టెంబరు 3: సుమారు 30 మంది జాతీయ వాదులు ఫమగుస్తా సమీపంలో ఒక గ్రామంలోని పోలీసు స్టేషన్‌పై నేడు దాడి జరిపారు. దీని ఫలితంగా ఆ ప్రాంతంలోని 8 గ్రామాలలో సాయంత్రం 6-30 నుంచి తెల్లవారే వరకు ఏ విధమైన రాకపోకలు, జన సంచారం వుండరాదని తీర్లేదని అధికారులు నిషేధం విధించారు. దాడి జరిపినవారు ముసుగులు ధరించారు. [illegible]

పట్టణాలు: ఆరోగ్యం

మంత్రి ఉద్యోగులు సభ్యులు ప్రజలు సహకరించాలి

[illegible]

శ్రీ నగేష్‌కు అమెరికా సన్మానం

[illegible]

శ్రీ ఆర్. టి. చారి మరణం

[illegible]

ఆంధ్రలో జల్లులు

[illegible] కోస్తా జిల్లాలలో కొన్నిచోట్ల చెదురు జల్లులు పడవచ్చు. శ్రీకాకుళం, విశాఖ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాలలో ఎల్లుండి ఉదయం వరకూ జల్లులు పడతాయి.

శీతోష్ణస్థితి

కేంద్రం	అత్యధికోష్ణం డిగ్రీలు	అల్పోష్ణం డిగ్రీలు
కళింగపట్నం	82	78
గన్నవరం	86	79
కాకినాడ	83	79
బందరు	88	80
నెల్లూరు	98	82
ఒంగోలు	91	80
రెంటచింతల	88	76
విశాఖపట్నం	84	78
అనంతపూరు	90	75
ఆరోగ్యవరం	85	72
కడప	92	79
కర్నూలు	88	74
హైదరాబాదు	82	70
మదరాసు	91	73
బెంగుళూరు	81	67
బళ్లారి	85	75
న్యూఢిల్లీ	92	80

పెట్టుబడి లేకుండా పరిశ్రమల ఉత్పత్తిలో కొంత అభివృద్ధి

ఉద్యోగ పరిస్థితులు సవరించి సాధించవచ్చునని నివేదిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3: మనదేశంలోని పరిశ్రమలలో ఉత్పత్తినీ, కార్మికుల జీతనాలనూ వృద్ధిచేయటానికి పని పరిశీలనా, యంత్రశాఖల స్థాపనా, భలితాలనుబట్టి ప్రతిఫలమివ్వటమూ మొదలయిన ఆధునికపద్ధతులను అమలు చేయటము యెంతవరకు వీలవుతుందో ప్రసిద్ధ బ్రిటిష్ పారిశ్రామిక ఇంజనీరింగు శిక్షణ అయిదుగురు పరిశీలనలు జరిపారు. వీరు భారత ప్రభుత్వం ఆహ్వా [illegible]

సానుభూతితో పరిశీలన

[illegible]

వేతనాల సంస్కరణ

[illegible]

సారెండు సైన్యం తగ్గింపు

[illegible]

కాశ్మీర్ ప్రిన్సెస్ విధ్వంసకుడు

అన్వేషణకై తైపే గవర్నర్ సమ్మతి

[illegible]

సేనలు, పోలీసుల మీద సయామ్ ప్రధాని అధ్యర్యం

[illegible]

బ్రిటిష్‌వారు చంపిన కికుయులు సంఖ్య

[illegible]

నాగా ప్రాంతంలో దౌర్జన్య చర్యలు

శాంతి భద్రతలకోసం జాతీయమండలి కృషి

[illegible]

పఖ్తూన్ ఆందోళన

[illegible]

దేశాభివృద్ధిని ప్రజలే చేయాలని శ్రీ జైప్రకాశ్

ప్రభుత్వమే చేస్తున్నందుకు విమర్శ

పోలీసు చర్యలపై కృపలానీ సిద్ధాంతం

[illegible]

ఈసభలో ఆచార్య కృపలానీ మాట్లాడుతూ ఒక కొత్తవాదన చేశారు. పాట్నాలో జాతీయపతాకానికి అవమానం జరిగిందని కాల్పులు జరిపించిన ప్రభుత్వము గోవాలో ప్రతిరోజూ మన పతాకానికి అవమానం జరుగుతున్నా కాల్పులు జరిపించటం లేదని ఆయన అన్నారు. గోవా సమస్య పరిష్కరించడానికి యుద్ధమైనా చెయ్యాలి, లేక పోతే బాగా ఉధృతంగా సత్యాగ్రహమైనా జరపాలి. ఈ రెండే పద్ధతులు" అని ఆయన అన్నారు.

సభకు శ్రీ రాజారాంశాస్త్రి అధ్యక్షత వహించారు.

ప్రజలే చేయాలి

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తమ ప్రసంగంలో సామ్యవాదిపద్ధతి వ్యవస్థ గురించి ప్రస్తావించి, అటువంటి వ్యవస్థకు అధికార వికేంద్రీకరణ ప్రాతిపదిక కావాలని అన్నారు. అటువంటి సమాజంలో ప్రజలు స్వయంగా నిర్మాణ కార్యక్రమాలకు పూనుకొంటారనీ, కాంగ్రెసు చెప్పే శ్రేయో రాజ్యం ప్రభుత్వ యంత్రాంగంపై ఆధారపడి ఉంటుందనీ అన్నారు.

డా॥ లోహియా ప్రసంగాలగురించి కూడా జయప్రకాశ్ నారాయణ్ ప్రస్తావించారు. ప్రజాసోషలిస్టునాయకుల మీద అభాండాలువేసి దుష్ప్రచారం చేసిన డా॥ లోహియా ఒక ఉద్యమం మొదలుపెట్టారు అని ఆయన అన్నారు.

పశ్చిమగోదావరిజిల్లా వరదనివారణ పథకాలు

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 3: ఎర్రకాలవ ప్రాజెక్టు—అరుళ్ళ—జగన్నాధపురం పంపింగ్ పథకాలను వరద నివారణ పథకంక్రిందనూ, ఎర్రకాలవరిజర్వాయరు, బైనేరు రిజర్వాయరు పథకాలనూ రెండవపంచవర్ష ప్రణాళికలో అమలు జరిపించవలసిందిగా పశ్చిమగోదావరి జిల్లా ప్రణాళికల సంఘం ఆంధ్ర ప్రభుత్వానికి లోగడ శిఫార్సు చేశారు. ఇవి జరిగితే దాదాపు 30 వేల టన్నుల అదనపు పంట లభిస్తుంది. ఈ పథకాల వివరా లివి.

	ఖర్చుఅయే మొత్తం (వేలు)	సాగుఅయేభూమి (ఎకరాలు)	అదనంగా పండేపంట (టన్నులు)
1 బైనేరు రిజర్వాయరు	20,00	7,700 (కొత్తగా)	3850
2. రౌద్రకాల్వ రిజర్వాయరు	36,00	2,600	13,000
3. జల్లేరు రిజర్వాయరు (అపిలేరువద్ద అడ్డంగా)	100	1,000 (విస్తరణ)	100
4. జల్లేరు అనకట్ట	358	2,400 (కొత్తగా) 1,600 (విస్తరణ)	1,400
1. అరుళ్ల అండ్ జగన్నాధపురం పంపింగ్‌స్కీమ్	2,21	500 (కొత్త—)	250
1. తమ్మిలేరురిజర్వాయరు(పాల్లేరుకు సంబంధించినది)	80,00	23,000 (కొత్తగా)	11,500
వరదనివారణ పథకం క్రింద:			
1. ఎర్రకాల్వ రిజర్వాయరు	65,00	—	—
2. బైనేరు రిజర్వాయరు	20,44	—	—

ఆసియాలో ఉక్కు ఉత్పత్తి

ముడిపదార్థాలు ఎక్కువగా లభ్యం

బాంగ్‌కాక్, సెప్టెంబరు 3: భారీ ఉక్కు, ఇనుము, పరిశ్రమలు అభివృద్ధి చేసుకోవడానికి చైనా, భారతదేశాలకు రెండింటికీ చాలా అవకాశాలు వున్నాయనీ, రెండుదేశాలలోను ఇనుప గనులు కావలసినన్ని కలవనీ, తూర్పు ఆసియా ఆర్థిక సంఘ కార్యదర్శి శ్రీ పి. యస్. లోకనాథన్, ఇనుము, ఉక్కు పరిశ్రమల గురించి నియమించిన ఉపసంఘం 6వ సమావేశంలో ప్రసంగిస్తూ తెలియజేశారు. 18 దేశాలనుంచి 45 మంది ప్రతినిధులు యీ సమావేశంలో [illegible]

పెరాక్‌కు విశేష అధికారాలు

[illegible]

చంబల్ ప్రాజక్టు తలుపులు

తుంగభద్ర వర్కుషాపులో తయారీ

[illegible]

సంపాదకునకు లేఖలు

ఆంధ్రోత్కళ సరిహద్దు సమస్య

అయ్యా! ఉభయులు అంగీకరించిన సూత్రాల ననుసరించి, ఆంధ్ర మదరాసు రాష్ట్రాల సరిహద్దు సమస్యలు పరిష్కరించడం చాలా ఆనందించదగిన విషయం. ఈ విధంగా ఆంధ్రోత్కళ సరిహద్దు సమస్యలు పరిష్కరిస్తే బాగుంటుందని ఇచ్చటి ఆంధ్ర ప్రముఖులెందరో అభిప్రాయపడుతున్నారు. కనుక ఆంధ్ర ప్రభుత్వం వెంటనే ఈ విషయంలో శ్రద్ధవహించి తగినచర్యలు తీసుకోగలదని ఆశిస్తున్నాను.

ఛత్రపురం:

అప్పికట్ల సూర్యనారాయణమూర్తి.

* * *

ముస్తాబాదులో సబ్ పోస్టాఫీసు

అయ్యా! ముస్తాబాద్ జనాభా సుమారు ఎనిమిదివేలు. ఇది బెజవాడ పక్కనున్న రైల్వేస్టేషను సూరవరం, నున్న, రైనవరం, పాతపాడు, కొండపాలూరు మొదలైన గ్రామాల కిది [illegible]

* * *

దావ్యంధర

[illegible]


మద్రాసులో 20 కిలోవాట్ రేడియో కేంద్రం


[illegible]

ప్రకటన

[illegible]







పశ్చిమ గోదావరిజిల్లాలో వరదలవల్ల జలమయమైన ఒక గ్రామం.

యానాం వద్ద లాకు కట్టటం అవసరం

20 వేల ఎకరాలకు రక్షణ కలుగునని శ్రీ లక్కరాజు సుబ్బారావు

కాకినాడ, సెప్టెంబరు 2: ఐదులక్షల రూపాయల ఖర్చుతో యానాంవద్ద ఒక 'లాకు' నిర్మిస్తే కాకినాడ తాలుకాలో దాదాపు 20 వేల యెకరాల పంట భూమిని వరదల పాలుకాకుండా కాపాడుకోవచ్చునని, యానాం ఇప్పుడు భారత దేశంలో చేరిపోయింది కాబట్టి, ప్రభుత్వం ఇందుకు వెంటనే పూనుకోవాలనీ కోరుతూ ఆంధ్రరాష్ట్ర భూ సంస్కరణల సంఘం అధ్యక్షుడు లక్కరాజు సుబ్బారావుగారు నేడొక ప్రకటన చేశారు.

ఈ ప్రాంతంలో, ముఖ్యంగా, గోదావరికి దూరంగా, తాలూకా చివరగా ఉన్న, కోరింగ ప్రాజెక్టు ప్రాంతాలలో స్థితిగతులను వివరిస్తూ, ఆయన ఇలా పేర్కొన్నారు. గోదావరికి వరదలు వచ్చినపుడు, రైలు మార్గాలకు, పట్టణాలకూ దగ్గరగావున్న ప్రాంతాలలో వాటిల్లే నష్టాన్నే అధికారులు గుర్తిస్తున్నట్లు కనబడుతుంది. ప్రయాణ సౌకర్యాలు లేకుండా, మారుమూలలో ఉన్న ప్రాంతాలలో కూడా, ఈ సారి వరదలవల్ల యెంతో నష్టం వాటిల్లింది. 1953లో గోదావరికి వరదలు వచ్చినపుడు, తాలూకా చివరన ఉన్న ప్రాంతాలలో ఎన్నోచోట్ల కట్టలు తెగి పంటభూములు మునిగిపోయాయి. అప్పట్లో, ఆ గండ్లు పూడ్చాలనీ, ఆ పైన, కట్టుదిట్టంగా కట్టలు పోయించాలనీ అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. అయితే అటువంటి ఏర్పాట్లు ఏమీ జరుగలేదు. పైగా ఈ ప్రాంతాలలో గండ్లన్నీ పూడ్చివేశారని పై అధికారులు అభ్యర్థనలకు సమాధానాలు వ్రాశారు.

లాకు నిర్మించాలన్న ప్రతిపాదన ఇదివరకే ఆమోదించబడింది. అయితే అప్పట్లో యానాం ఫ్రెంచి స్థావరంగా ఉంటూ వచ్చింది. భారత దేశానికి కూడా స్వాతంత్ర్యం సిద్ధించలేదు. ఇప్పుడు మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ఫ్రెంచి స్థావరాలు దేశంలో విలీనం అయ్యాయి. ఇప్పుడు అటంకాలు ఏమీ లేవు.

ఖర్చు ఐదులక్షలే

అయినా ప్రభుత్వం ఈవిషయంలో శ్రద్ధవహించటంలేదు. ఇంతకీ ఈలాకు నిర్మాణానికి అయ్యేఖర్చు ఐదులక్షలే. అయితే, దీనివల్ల 20 వేల ఎకరాల పంట భూములను వరద ప్రమాదం నుండి కాపాడుకోవచ్చు. ఇది కాకుండా, ఈడాగాంలో మరో 14 వందల ఎకరాలను సాగుక్రిందకు తేవచ్చును.

అభివృద్ధి పన్ను

డెల్టాభూములపై వచ్చేరాబడిదృష్ట్యా ప్రభుత్వం ఈలాకునిర్మించినందుకు వేరే అభివృద్ధి పన్ను విధించరాదు. అయినప్పటికీ, ఖర్చుపెట్టిన డబ్బు రాబట్టుకోవాలంటే, ఎకరాకు రూపాయిచొప్పున కొన్ని సంవత్సరాల అభివృద్ధి పన్ను వసూలు చేయవచ్చు.

ఈ పరిస్థితుల దృష్ట్యా కాకినాడ తాలూకా శివారు ప్రాంతాలవారినీ, కోరింగలంక ప్రజలనూ ప్రభుత్వం సమావేశపరచి, వారి అభీష్టానుసారం, ఇక్కడ వరద నివారణకు సమగ్రమైన కట్టుదిట్టాలు చేయించి, లాకు నిర్మాణానికి వెంటనే పూనుకోవాలి.

గోదావరిగట్టును పటిష్ఠం చేయాలి

రాజమండ్రి, సెప్టెంబరు 3: గోదావరి గట్టును పటిష్ఠం చేయడానికి వెంటనే తగుచర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలను కోరుతూ ఇక్కడి దివ్యజ్ఞానసమాజం ఒకతీర్మానం చేశారు. 1953 వరదలవల్ల రాజమండ్రి పట్టణానికి వాటిల్లిన నష్టందృష్ట్యా ఇప్పుడు ఈ కట్టుదిట్టం చేయడం అత్యవసరమని వారు పేర్కొన్నారు.

వచ్చే వరదకాలంలో అన్నారు!

ఇంజనీరింగ్ శాఖ ఏమిచేసినట్లు?

కోరంగివద్ద కట్టలు కొట్టుకుపోయాయి

పదేళ్లలో హైదరాబాదు రాష్ట్రంలో మద్యనిషేధం

అక్రమసారా తయారీ పెరుగుతున్నదని శ్రీ రంగారెడ్డి ప్రకటన

(స్వకీయ విలేఖరి)

సికింద్రాబాదు, సెప్టెంబరు 3: హైదరాబాదు రాష్ట్రంలో మద్యనిషేధం క్రమంగా పదేండ్లలో అమలు చేయబడుతుందని ఆబ్కారీ శాఖ మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ఇవ్వాళ శాసనసభలో తెలియచేశారు.

1958 - నాటికి మద్యనిషేధాన్ని అమలుచేయాలని కేంద్రం ఆదేశించిందనీ, అట్లా చేస్తే ఆర్థికంగా చాలా నష్టం వస్తుంది. కనక పదేండ్లలో ఈ పని చేయాలని ప్రభుత్వం తలపోస్తున్నదనీ ఆయనన్నారు.

రాష్ట్రంలో అక్రమ సారాబట్టీలు పెట్టటం చాలా ఎక్కువగా వున్నదనీ, ఆబ్కారీ ఉద్యోగులు 668 కేసులు పట్టుకొన్నారనీ, 529 పై కేసులు పెట్టబడ్డాయనీ, 367 మందికి జుల్మానాలు, 37 మందికి ఖైదు విధించబడిందనీ, 63 మందిని విడిచిపెట్టారనీ 130 కేసులువిచారణలో వున్నవనీ మంత్రి తెలిపారు.

రాష్ట్రం మద్యనిషేధం విషయంలో ఇంకా ఏ నిర్ణయమూ చేయలేదని కూడా ఆయన అన్నారు.

పజిల్స్ విషయంలో శాసనం

పజిల్స్ విషయంలో పార్లమెంటు శాసనం చేయటం వాంఛనీయమని హైదరాబాద్ శాసనసభ నేడు తీర్మానించింది.

పూర్తిపేర్ల మార్పు

సారాయి చేయించే నేరాలు

ఎక్కువ అని అమెరికన్ వైద్యుని భావం

శాన్‌ఫ్రాన్సిస్కో, సెప్టంబర్ 2: "అమెరికాలో ఇతర మత్తు పదార్థాలన్నిటి వల్లనూ కలిసి జరిగే నేరాలకన్నా, ఒక్క సారాయి తాగిన వాళ్లు చేసే నేరాలు ఎక్కువ. అంతేకాక దౌర్జన్యాలు, బాధలు దీనివల్ల కలుగుతున్నవి. అమెరికాలో కనీసం పదిలక్షల మంది తాగుబోతులు ఉన్నారు" అని నేడిక్కడ అమెరికన్ మనస్తత్వ సంఘ సమావేశంలో లాంగ్లీ పోర్టర్ చికిత్సాలయ వైద్యుడు డా॥ కార్ల్ బౌమన్ ప్రకటించారు.

నరసాపురంలో సారా దొంగలకు శిక్ష

పంటచేలలో నీరు నిలచి నష్టం వాటిల్లే ప్రమాదం

ఇళ్లు కూలినవారికి సహాయం

గోదావరిప్రాంతంలో వానవరద కలిసిచేసిన బీభత్సం

(ఆంధ్రపత్రిక విలేఖరులు)

చిన్నరేగుపల్లివద్ద 330 ఇళ్లు ధ్వంసం

భద్రాచలం, సెప్టెంబరు 2: భద్రాచలం తాలూకాలో మెట్ట మాగాణి భూములు దాదాపు యేడువేలయెకరాల వరకూ గోదావరి వరదవల్ల మునిగిపోయినవని యీ ప్రాంతంలో పర్యటనచేసిన తహశీల్దారు జి. కృష్ణమూర్తిగారు విలేఖరులకు చెప్పారు. అయితే పంటనష్టం అట్టే ఉండబోదని ఆయన అన్నారు. చిన్నరేగుపల్లివద్ద 330 ఇళ్లు నీట మునిగిపోయాయి. తొమ్మిదియిళ్లు వరద తాకిడికి కూలిపోయాయి.

శబరి వరద బాధితులకు సహాయం

శబరీనదికి ఇటూ అటూవున్న 28 గ్రామాలలో వరదబాధితులకు బియ్యం పంచిపెట్టబడినవనీ, భద్రాచలం, దుమ్ముగూడెం, కూనవరం గ్రామాలలో చౌకడిపోలు నెలకొల్పి బియ్యం సరఫరా చేయడానికి యేర్పాట్లు జరిగినవనీకూడా కృష్ణమూర్తిగారు చెప్పారు.

మొత్తానికి అదృష్టవశాత్తూ వరదలవల్లగాని, వర్షంవల్లగాని యీ ప్రాంతంలో చెరువులకు, ఇతరజలాశయాలకు యెక్కడా గండ్లుపడినట్లు వార్తలు రాలేదు.

రెవిన్యూమంత్రి రాక

ఈ మన్యంప్రాంతాలలో వరదప్రాంతాలనుచూచి, సంగతి సందర్భాలు స్వయంగా తెలుసుకునే నిమిత్తం రెవిన్యూమంత్రి కల్లూరి చంద్రమౌళిగారు యీనెల 7-వ తేదీన ఇక్కడకువచ్చి మూడురోజులు పర్యటన చేయగలరని తెలుస్తూంది.

కవిటిలో 200 ఇళ్లకు దెబ్బ

అమలాపురం, సెప్టెంబరు 2: ఈ ప్రాంతంలో బుడమ, చోడి మొదలైన పంటలు బాగా దెబ్బతిన్నాయి.

కొన్నిచోట్ల రోడ్లు కొట్టుకుపోయాయి. దానితో రాకపోకలు బంద్దయిపోయాయి. జల్లేరు పొంగి, గణపవరం, లక్ష్మయ్యచెరువు, తాడువాయి మొదలైన చెరువుల కట్టలు తెగాయి. జంగారెడ్డిగూడెంనుండి జీలుగుమిల్లి, యర్నగూడెం వెళ్లే బస్సులు ఆపి వేయవలసి వచ్చింది. కాలినడకన ప్రయాణంకూడా దుస్సాధ్యంగా ఉంది. చెరువుకట్టలు తెగి నీరు ప్రవహించినందువల్ల పంటలు దెబ్బతిన్నాయి. పొలాలలో ఇసుకమేట వేసింది. ముందు పంటలకు చెరువులో నీరు నిలచే అవకాశాలు లేకుండా పోయింది. అందువల్ల ప్రభుత్వం వెంటనే ఇక్కడి చెరువులకుకట్టలు పోయించాలి, మొన్నటిదాకా అనావృష్టితో బాధపడ్డ ఈ ప్రాంతం రైతులు ఇప్పుడు అతి వృష్టివల్ల నష్టపడవలసి వస్తూంది.

రాజమండ్రి పల్లపు ప్రాంతాలు జలమయం

రాజమండ్రి, సెప్టెంబరు 1: గత నాలుగైదు రోజులుగా గోదావరికి వరద వచ్చినందువల్ల, ఈమధ్య కురిసిన వర్షజలం అంతా ఇక్కడి పల్లపు ప్రాంతాలయిన వీరభద్రపురం, లింగంపేట, తుమ్మలావ, అల్కాటుతోట మొదలైన చోట్ల నిలవ ఉండిపోయింది. ఈ పేటలన్నీ పూర్తిగా జలమయమైపోయాయి. ఈ ప్రాంతాలలోని ప్రజలకు కలరా నిరోధక టీకాలు వేస్తున్నారు.

నిన్న సాయంత్రం జరిగిన పురపాలక సంఘ సమావేశంలో పలువురు సభ్యులు ఈ ప్రాంతాలలోని నీరును అవతలకు పంపే ఏర్పాట్లు వెంటనే చేయాలని కోరారు. ఈ విషయంలో అవసరమైన ఏర్పాట్లు చేయించగలమని కమీషనర్ కృష్ణయ్యశెట్టిగారు చెప్పారు.

కోరంగిలంకలో 4 వేల ఎకరాల ముంపు

ముల్లవరం, సెప్టెంబరు 1: ఆగస్టు 28వ తేదీన ...

పల్లంకుర్రు

కోతకురాని నువ్వుచేలకు దెబ్బ

పోలవరం తాలూకాలో చెరువులకు గండ్లు

వేటపాలెం పంచాయితీ అధ్యక్షుని బర్తరఫ్

అరుంధతీయులకు ఇళ్లస్థలాలు

చిలకలపాడులో పంపకం

గుంటూరుజిల్లా నీటిపారుదల

భీమవరంలో ఇన్‌ఫ్లూయంజా కుర్రవాని మరణం

రాష్ట్ర వార్తలు

విజయవాడ

ఆంధ్రరాష్ట్ర ఆదాయపు పన్ను వసూలుశాఖ మూడవ తరగతి ఉద్యోగుల సంఘానికి ఈ క్రిందివారిని ఎన్నుకున్నారు: వి. చలపతిరావుగారు అధ్యక్షులు, కె. యస్. సత్యనారాయణగారు ఉపాధ్యక్షులు, సి. రాధాకృష్ణమూర్తిగారు ప్రధాన కార్యదర్శి, కె. హనుమయ్యగారు సంయుక్త కార్యదర్శి, పి. శ్రీరామమూర్తిగారు కోశాధిపతి, శ్రీయుతులు వి. శ్రీరామమూర్తి, యన్. వెంకటరావు, కె. సుబ్బారావు, యస్. ఎ. కె. జిలాని సభ్యులు. స్వ.వి.

గుడివాడ

శ్రీరామవిలాససభవారి అధ్వర్యంలో వేణుగోపాలస్వామి ఆలయంలో 2-వ తేదీ సాయంత్రం బి. శ్యామలాదేవిగారి గానసభ జరిగింది. వారణాసి బ్రహ్మయ్యశాస్త్రిగారు వాయులీనము, రావి గోపాలంగారు మృదంగము వాయించారు.

హైయ్యర్ ఎలిమెంటరీ స్కూల్ల డిప్యూటీ ఇన్‌స్పెక్టరు టి. కోటిరెడ్డిగారు బదిలీ అయి వెళ్లే సందర్భంలో వీడ్కోలుసభ జరిగింది. ఎ. సీతారామయ్యగారు ప్రసంగించారు.

రాజమండ్రి

రాజమహేంద్రవరంలో ప్రముఖ వాణిజ్య సంస్థ అయిన గోదావరి కలప వర్తక సంఘపాలక వర్గానికి ఆగస్టు 31 వ తేదీని జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నికలు జరిగాయి. ఉండవల్లి శంకర కోటేశ్వరరావు, కొట్టాడ వెంకన్న గారలు ఈ సంఘానికి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు. కంతిపూడి సుబ్బారావుగారు కార్యదర్శిగాను, పరాంకుశం మూలస్వామిగారు సహాయ కార్యదర్శిగాను ఎన్నుకోబడ్డారు. తిక్కరాల రామలింగయ్యగారిని కోశాధికారిగా ఎన్నుకొన్నారు.

ఇండ్లూరు

రాజంపేట తాలూకా ఇండ్లూరు రెవిన్యూ డివిజనలు ఆఫీసరు. వి. ఎ. మీనన్‌గారి అధ్యక్షతను ఆగస్టు 30 వ తేదీని హరిజన దినోత్సవం జరిగింది. సభకు దాదాపు 6 వందలమంది హరిజనులు, హరిజనేతరులు హాజరైనారు. శ్రీయుతులు యస్. రామాచార్యులు యం. పట్టాభిరామయ్య బి. సీతారామరెడ్డి జి. నరసింగ రామగారలు యన్. సుబ్రహ్మణ్యం గార్లు ప్రసంగించారు. యం. గురవయ్యగారు వందనలర్పించారు. రాత్రి అన్నివర్గాలవారు హరిజనులలో కలసి భోజనం చేశారు. హరిజనోపాధ్యాయులు ఎరికెలయ్యగారు 'నేతాజీ చరిత్ర' హరికథ చెప్పారు.

వైరా

ఆంధ్ర వాణిజ్య మండలి ప్రదర్శన

సరస్సిద్ధితాలూకాలో బొద్దన్నలు దిద్దలాలు

బకాయిల వసూలు నిలిపి వెయ్యాలి

తూర్పుకృష్ణా కాంగ్రెసు తీర్మానం

బందరు, సెప్టెంబరు 2: అప్పుల బకాయిలు వసూలు చెయ్యడం ప్రస్తుత ఆర్థిక స్థితిగతులను బట్టి నిలుపు దలచేసి, 1956 జనవరిదాకా వాయిదా వేసి, మార్చిలోపల అన్ని అప్పులు వసూలు చేసుకోవలసిందిగా కోరుతూ ఆగస్టు 30 వ తేదీని బందరులో తుమ్మల వెంకట కృష్ణరావుగారి అధ్యక్షతన సమావేశమైన తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యవర్గం తీర్మానించింది.

ప్రధాన కార్యదర్శి మండలి వెంకట కృష్ణారావుగారు తయారుచేసిన జమా ఖర్చుల పట్టిక నివేదిక కార్యవర్గం ఆమోదం పొందింది.

ప్రత్యేక గ్రంధాలయ సంచిక ప్రచురణ

తెనాలి, ఆగస్టు 31: ఆంధ్ర దేశ గ్రంథాలయ సంఘ కార్యదర్శి పాతూరి నాగభూషణంగారు ఇలా విజ్ఞప్తి చేస్తున్నారు:

"గ్రంథాలయ సర్వస్వము అక్టోబరు సంచికను, గ్రంథాలయ శాసనమునకు సంబంధించిన ప్రత్యేక సంచికగా ప్రచురించ నిశ్చయించాము. ఆంధ్ర రాష్ట్రంలో అమలులోనున్న మద్రాసు గ్రంథాలయ చట్టమునకు, తెలంగాణా లో అమలులోకి రానున్న హైదరాబాద్ గ్రంథాలయ చట్టమునకు సంబంధించిన వివిధ సమస్యలు, విమర్శలు, సూచనలు మొదలగు వాటితో కూడిన వ్యాసములను సెప్టెంబరు 15 వ తేదీలోగా మాకు పంపవలసిందని, గ్రంథాలయోద్యమ అభిమానులనూ, గ్రంథాలయాలతో సంబంధం గలవారినీ కోరుతున్నాము."

మహబూబు నగరం హిందీప్రచార సమ్మేళనం

మహబూబు నగరం, సెప్టెంబరు 2: జిల్లా హిందీప్రచార సంఘాధ్యక్షులు, శ్రీ. పిట్ట లింగప్పగారి అధ్యక్షతన ఆగస్టు 30 తేదీ సాయంత్రం హిందీ అభిమానుల సమావేశం జరిగింది. హైదరాబాదు హిందీప్రచారసంఘ కార్యదర్శి శ్రీ ఆంజనేయశర్మ ప్రసంగించారు. నవంబరులో రఘుపతిపేటలో జిల్లా హిందీ ప్రచారసమ్మేళనం జరపడానికి నిశ్చయించి ఒక ఆహ్వానసంఘం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి 9 జిల్లాలవరకు ఖర్చు కాగలదనికూడా అంచనా వేశారు.

అనకాపల్లి ఆసుపత్రిలో కొత్తవార్డు

అనకాపల్లి, ఆగస్టు 31: పురపాలకసంఘం ఆస్పత్రిలో క్రొత్తగా నిర్మించిన వార్డును మంత్రి శ్రీ ఎ. బి. నాగేశ్వరరావు నేడు ప్రారంభం జరిపారు. శ్రీ గండికోట లక్ష్మీనరసింహం స్వాగత పత్రం చదివారు. పురపాలకసంఘాధ్యక్షుడు శ్రీ శ్రీ. అప్పలస్వామి మంత్రి సేవను ప్రశంసిస్తూ మాట్లాడారు.

తరువాత మంత్రి ఆస్పత్రి, కళాశాల, ప్రేమ సమాజం సందర్శించారు. ఆస్పత్రిలో, పదవీవిరమణచేసిన వైద్యులు శ్రీ ముంగు అప్పలస్వామి చిత్రపటాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభకు శ్రీ డి. బి. గోవిందరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడారు. శ్రీ రామసోమయాజులు, కన్నయ్య పంతులు, గారలు ప్రసంగించారు.

గద్వాలలో స్త్రీ బలవన్మరణం

గద్వాల, ఆగస్టు 30: ఇక్కడి ప్రముఖ వ్యాపారస్థులు శ్రీ పచ్చిపులుసు రాములు సోదరి శ్రీమతి లక్ష్మీదేవమ్మ (18 సంవత్సరాలు) కిరసనాయిలు ఒంటిపై పోసుకొని, నిప్పంటించుకొని బలవన్మరణం పొందింది.

మంటలు ఎగప్రాకగానే అరుపులు వేయగా, చుట్టుపక్కల వారు వచ్చి, నీళ్లుపోసి చల్లార్చ ప్రయత్నించారు. ఒళ్లంతా బొబ్బలెక్కి ఆస్పత్రిలో చేర్చేలోపుగానే మరణించింది.

తను చేసిన పనికి పుట్టింటివారు గాని అత్తింటివారు గాని కారణం కాదని, ఆమె మరణవాఙ్మూలంలో చెప్పింది.

బందరు బాలభటుల సంఘం

బందరు, ఆగస్టు 31: ఆదివారం సాయంకాలం స్థానిక స్కౌట్ సంఘం శిబిర జ్యోతి (కాంప్ ఫైర్) సభ ఏర్పాటుచేశారు. ఆంధ్ర రాష్ట్ర రవిణ్యాబోర్డుసభ్యులు శ్రీ ఎస్. పి. పాయ్ పాల్గొన్నారు.

శ్రీ పాయ్ ఈ నెల 29 వ తేదీన ఇక్కడికివచ్చారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన సందర్భంలో జిల్లా వైద్యశాఖాధికారి ఎస్. గోవిందరాజులుగారు శ్రీ పాయ్‌కి స్వాగతం చెప్పారు. సాంఘిక సంక్షేమసంఘాలు ఆసుపత్రి ఆవరణలో కట్టిస్తున్న వివిధ భవనాలనుచూచి వారి కృషిని శ్రీపాయ్ మెచ్చుకున్నారు.

ఆ తరువాత సేవాసమాజం నిర్వహిస్తున్న ఆహారశాల చూచిన అనంతరం, సంక్షేమసంఘం మహిళా క్లబ్ లో జరుగుతున్న 'నర్సరీ స్కూలు'ను శ్రీ పాయ్ చూచారు.

తిరుపతి దేవస్థానం పథకాలు

కోటిరూపాయల ఖర్చు

తిరుపతి, సెప్టెం 1: తిరుమలతిరుపతి దేవస్థానం, ధర్మకర్తలసంఘం ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద, వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలకు సుమారుకోటి రూపాయలు ఖర్చు పెట్టదలచి, అందుకు సంబంధించిన ప్రతిపాదనలను, మొన్నటి సమావేశంలో ఆమోదించారు. సమావేశానికి ధర్మకర్తల సంఘాధ్యక్షుడు బి. సోమయ్యగారు హాజరు కానందున శ్రీ. సూర్యనారాయణగారు అధ్యక్షత వహించారు.

ధర్మకర్తల తీర్మానాల ప్రకారం ఈ దిగువ కార్యక్రమాలు ప్రణాళికలో చేర్చబడినవి: కార్యక్రమాలు - నాటకీకరించిన సొమ్ము వివరాలు - ముందటి తిరగతి ఆస్పత్రి నిర్మాణానికి, అంటు వ్యాధుల, క్షయ, ఆస్పత్రులఅభివృద్ధికి రు 26 లక్షల 50 వేలు. తిరుమల ఆస్పత్రి అభివృద్ధికి - 5 లక్షలు పాఠశాలానికి రోడ్డు; రు 4 లక్షల 60 వేలు, పాకరకం ఇళ్ల నిర్మాణం విరాళంగా ఇచ్చే భక్తులకు రు 15 లక్షలు. తిరుపతిలో రైలుమార్గానికి అవతల ప్రక్కన సత్రం నిర్మాణానికి రు5లక్షలు-తిరుమల మురుగు పారుదల పథకం - రు 4 లక్షలు. అనందనిలయ విమానమునకు బంగారుపూత - రు 15 లక్షలు. తిరుమలలో స్వామివు ష్కరణి బాగుచేయడానికి - రు 1 లక్ష 50 వేలు అలిపిరివద్ద కాలిబాటపై మంటపంకు 1 లక్ష. యాత్రికులకోసం దీపాల సౌకర్యంతో పాకలు వేయడానికి — రు 1 లక్ష, ఆవుల, ఉద్యానవనాలు అభివృద్ధికి రు 1 లక్ష 40 వేలు, గోశాల విస్తరణ, పాడిశ్రేణుల అభివృద్ధికి రు 1 లక్ష, తిరుమల దేవాలయానికి వెనుక ప్రక్కనవున్న షాపులు తొలగించుటకు, పట్టణ అభివృద్ధి ప్రణాళికకు రు 8 లక్షలు. తిరుమల, పాపనాశం వసతిగృహాలకు వెళ్లే కాలిబాటమెట్లు బాగుచేయడానికి రు 75 వేలు, కపిలతీర్థంరోడ్డు కొండల దిగువదాకా ఇక్కడేరోడ్డు మరమ్మతు రు 1 లక్ష. శ్రీ వెంకటేశ్వర కళాశాలకు భవనాలు, విద్యార్థినీవసతిగృహాలు రు 1 లక్ష 20 వేలు. తిరుమలలో మిడిల్ స్కూలు కేదా హైస్కూలు పెట్టుటకు రు 40 వేలు, అర్చకుల, కల్యాణ, శాస్త్రశాస్త్రాల శిక్షణపాఠశాలల పారిశ్రామిక పాఠశాల, ప్రాచ్య పాఠశాల వసతిగృహాలకు - రు 8 లక్షలు. శ్రీ వెంకటేశ్వర అనాధ శరణాలయానికి రు 1 లక్ష 50 వేలు, పారిశ్రామిక పాఠశాలకు రు 1 లక్ష. చెవిటి మూగ గ్రుడ్డి బాలపాఠశాలలకు రు 2 లక్షలు, దేవస్థానం రవాణా శాఖకు బస్సులు, లారీలుకొని రవాణా సౌకర్య అభివృద్ధిచేయడానికి రు 4 లక్షలు.

ప్రజారోగ్యం, సివిల్ ఇంజనీరింగు ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు, వసతి శాఖలకు ఉమ్మడిగా తిరుపతిలో కార్యాలయ భవనం ఏర్పాటు చేయడానికి రు 2 లక్షల 25 వేలు. తిరుపతి, తిరుమలలో దేవస్థానం సిబ్బంది అందరూ, స్వంతంగా ఇళ్లు కట్టుకొనేనిమిత్తం అప్పులు ఇచ్చేందుకు రు 5 లక్షలు.

వృక్షశాస్త్ర పరిశోధన

కొంత ప్రభుత్వం ఇచ్చే డబ్బుతోను, కొంత దేవస్థానం డబ్బుతోనూ తిరుమలలో వృక్షశాస్త్ర పరిశోధనకు ఉపకరించేట్లు తోట పెంచాలని ప్రభుత్వ వ్యవసాయశాఖ డైరక్టరు పంపిన లేఖ చర్చించి, అలాంటితోట పెంచుటకు 50 ఎకరాల భూమి కౌలు కివ్వడానికి తమకేమీ అభ్యంతరం లేదని ధర్మకర్తల సంఘంవారు తీర్మానించారు. అయితే పెట్టుబడి ఖర్చు విషయంలో, పాలుపరి తోట నిర్వహణ కయ్యేఖర్చు విషయంలో, దేవస్థానం భరిస్తుందని ముందుగానే ఒప్పేసుకోవడం మంచిదిగాదని, ప్రభుత్వం ఈ విషయంలో తీసుకొనే చర్యకు ఉపక్రమించాలని తీర్మానంలో కోరారు.

సిబ్బంది పిల్లలజీతాలు వినహాయింపు

దేవస్థానం ఆధ్వర్యాన నడుచబడే పాఠశాలల్లోను, కళాశాలల్లోను చదువుతున్న దేవస్థానం ఉద్యోగుల పిల్లలందరికీ జీతం పూర్తిగా మినహాయించుటకు నిశ్చయించారు.

దేవస్థానం సివిల్ ఇంజనీరింగు శాఖవారు నిర్వహించే పనులను, యేడాదికి రెండుసార్లు తనిఖీ చేయించడానికి ప్రభుత్వం, సూపరింటెండింగ్ ఇంజనీరును పంపాలని కట్టుకవగాని, ఇంజనీరునుపంపి, ఆయన అభిప్రాయం తెలుసుకొనే అవకాశం కల్పించాలని, యిందులకయ్యే ఖర్చు దేవస్థానమే భరిస్తుందని తెలుపుతూ మరో తీర్మానం చేశారు.

దేవస్థానముల ఆహ్వాన విద్వాంసులుగా, అప్పిగట్ల జగన్నాథాచార్యులు గారిని నియమించారు.

విమానానికి బంగారుపూత

శ్రీ వెంకటేశ్వరస్వామి ఆనందనిలయం విమానానికి బంగారపుపూత శాశ్వతంగా ఉండేట్లు ఎన్ని పొరలు పూత పూయడం అవసరమో నిపుణుల అభిప్రాయం తీసుకోవలసిందిగా దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును ఆదేశించారు. 15 పొరలుగా బంగారు పూత వేస్తే శాశ్వతంగా ఉంటుందనీ, ఆవి పూరీలు చేయడానికి, 30 వేల తులాల బంగారం కావలసి వుంటుందని చెప్పబడుతున్నది.

తిరుమలకు నక్కి కొండ దగ్గర ఒక ఉద్యానవనం నిర్మించి అందులో పఠనాలయం గ్రంధాలయం

విద్యార్థులలో క్రమశిక్షణ

అసౌకర్యాలు కల్పించవద్దని హితవు

విజయవాడ, సెప్టెంబరు 2: "విద్యార్థులలో క్రమశిక్షణ సన్నగిల్లింది. విద్యార్థులు రైళ్లను గొలుసులాగి తమ ఇచ్ఛ వచ్చినట్లు ఆపి తోటి ప్రయాణీకులకు అసౌకర్యం, రైల్వేలకు నష్టం కలుగజేస్తున్నారంటే, వారిని ప్రోత్సహించేవారున్నారనిపించేదు" అని నిన్న సాయంత్రం విజయవాడ యస్.ఆర్.ఆర్.కళాశాల విద్యార్థిసంఘానికి ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ పి. ఆర్. రామచంద్రరావు అన్నారు.

కుమారి కనకవల్లి ప్రార్థనతో సభ ప్రారంభమయింది. కళాశాల డైరక్టరు శ్రీ డి. వి. కృష్ణయ్య సభికుల నాహ్వానించారు. ప్రిన్సిపాలు శ్రీ తెన్నేటి సూర్యనారాయణ అధ్యక్షత వహించారు.

భావి జీవితంలో మహోన్నత స్థాయి నందుకొనుటకు అర్హతసంపాదించే నిమిత్తం విద్యార్థులు తమ విద్యాలయాలలో కాలం గడపాలని రామచంద్రరావుగారు ఉద్బోధించారు.

కార్యదర్శి శ్రీ అంగిరేకుల వెంకటేశ్వరరావు వందనాలు సమర్పించారు.

అనంతరం విద్యార్థులు "అపాంజవము" అనే నాటికను ప్రదర్శించారు. (స్వ. వి.)

పెట్టుబడి రూ 10 వేలు మంజూరు చేశారు.

పారిశుధ్యం

తిరుమలలో మురుగుపారుదల పథకం అమలు జరపడానికి, ప్రజారోగ్యశాఖకు చెందిన అసిస్టెంటు ఇంజనీరును ఎరువుగా ఇవ్వాలని పని తనిఖీ చేయడానికి ఒక శానిటరీ ఇంజనీరును పంపాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య కళాశాలకు ప్రిన్సిపాల్ గా, ఆకాశవాణి సమస్య లెక్చరర్ బి. వి. శేషగిరి రావు గారిని నియమించారు.

నవంబరు 11 తే యిక్కడ జరుగ బోయే అఖిల భారత విశ్వసంస్కృతి పరిషత్సమావేశపుకు యేయే ర్పాట్లు జరుగుతున్నదీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ద్వారా తెలుసుకొని ఒక ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ ఆహ్వాన సంఘంలో, దేవస్థానం ధర్మకర్తల సంఘ సభ్యులను, వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులను, ప్రముఖ వ్యక్తులను సభ్యులుగా నియమించాలని నిశ్చయించారు.

శ్రీ వెంకటేశ్వర కళాశాలలో సంస్కృతం, తెలుగు, బి. ఎ. తరగతులు ప్రారంభించుటకు అనుమతి కోరడానికి తీర్మానించారు.

ఇనాం రైతుల రక్షణ

చట్టసవరణ అవసరమని శ్రీకాకుళంజిల్లా రైతుల విజ్ఞప్తి

టెక్కలి, సెప్టెంబరు 2: సాకరు ఇనాంలు మినహా మిగతా అన్ని రకాల ఇనాములను, 'ఎస్టేటు' అన్న నిర్వచనం క్రింద చేర్చి, వాటిని త్వరగా రద్దు చేసివేయాలని, శ్రీకాకుళంజిల్లా, ఇనాం రైతు మహాసభలో తీర్మానించారు. ఈ మహాసభ, మొన్న ఆగస్టు 28 వ తేదీన టెక్కలితాలూకా నర్సిపురం గ్రామంలో బి. ఎం. రెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ సీర్యా జగన్నాథం, శ్రీ పోతుల గున్నయ్య, శ్రీ జి. ఎల్. నాయుడు ఇంకా 800 మంది రైతు ప్రతినిధులు సభలో పాల్గొన్నారు. ఆహ్వాన సంఘం తరఫున టెక్కలితాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు, జొన్న దుర్యోధననాయుడు గారు సభికులకు స్వాగతం చెప్పారు.

సీర్యా జగన్నాథంగారు సభను ప్రారంభిస్తూ, జమీందారీల మాదిరే, ఇనాంలను కూడా ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలని కోరారు.

ఒక్క అంగుళం ముందు పోలేదు

అధ్యక్షులు బి. ఎం. రెడ్డిగారు ఉపన్యసిస్తూ యిలా చెప్పారు:- ఆంధ్ర రాష్ట్రం యేర్పడి రెండేండ్లయినా భూమి సంస్కరణ రంగంలో ఒక్క అంగుళం ముందుకు జరగలేదు. ప్రకాశం సంజీవరెడ్డిగార్ల హయాంలో ప్రభుత్వం, నానాటికీ రాజ్యవహారాలలో చిక్కుబడిపోయి యేమీ చేయలేకపోయింది. బి.వి.జి. రాజుగారి నాయకత్వాన సాగిన కరివెన ఇనాం రైతు సత్యాగ్రహం, అప్పటి ఆంధ్ర కాంగ్రెసు అధినేత బెజవాడ గోపాలరెడ్డిగారి అభయంతో అంతరించింది. ఆ తరువాత ఆంధ్ర గవర్నరు ఇనాం రైతు రక్షణకు జారీచేసిన ఆర్డినెన్సులో, "కౌలుదారు" అనే కొత్తశబ్దం ఉపయోగించారు. ఈ ఆర్డినెన్సు కూడా సేద్యదారుణ్ణి అంటిపెట్టుకొని వున్న ప్రతివాదు లనుకున్నారు.

విమర్శించాయి. కౌలుదారు అంటే సాయికారీరైతు. అంతేగాని శాశ్వతమైన వసతివరం హక్కుదారుడైన ఇనాందారుడు కౌలుదారుగా పరిగణించే అధికారం ప్రభుత్వానికి ఎక్కడిది. కనుక ఇనాం రైతు రక్షణ ఉద్దేశించినప్పుడు ఇనాంరైతు అనడానికి బదులు కౌలుదారు అని పదప్రయోగం చేయడం న్యాయబద్ధం గాదు. ఈ పద ప్రయోగం గురించి, శాసనసభలోని రైతు ప్రతినిధులు జాగ్రతగా పరిశీలించాలి."

"ఎస్టేటు భూముల చట్టంలోని సెక్షన్ 3 (7) జమీందారీ రద్దుచట్టము

లోని సెక్షన్ 3 (3) డి లోరా భూయిష్టంగా ఉన్నవని ప్రతిఒక్కరికి తెలుసు. కేంద్ర ప్రణాళికా సంఘం కూడా అన్నిరకాల ఇనాంలను రద్దుచేయాలని కోరుతున్నది. అయినా జమీందారీ భూపట్టాల గరిష్ఠపరిమాణము నిర్ణయించాలని ప్రణాళికా సంఘం ఇలా చెప్పుతుండగా ఉండగా, మద్రాసు ప్రభుత్వము ఇనాంలరద్దు విషయంలో, అదేమాత్రం శ్రద్ధ చూపెందుకు కల్పిస్తున్నట్టు కనిపించడం లేదు. ప్రభుత్వము యిప్పటికైనా మేలుకొని జమీందారీ రద్దు చట్టానికి అవసరమైన సవరణలుచేసి రైతులకు రక్షణ కల్పించాలి."

"టెక్కలి తాలూకాలో కంట్రగడ, కొండభూపాలపురం, సంకొంపురం ఇనాంగ్రామాలకు, సర్ను తగించటాన్ని ప్రభుత్వం వర్తింపచేయకపోతేను, ఎన్ని పార్లు చెప్పుకొన్నా అలకించే నాథుడేడి".

"ఇనాంలను మాత్రమే యొస్టేట్లుగా పరిగణింప జనతాయ నిబంధన ననుసరించి కొన్ని సేవాదాయ ధర్మాదాయ గ్రామాలు రద్దు చేయబడినవి. కాని మరికొన్ని సేవాదాయ ధర్మాదాయ గ్రామాలలో చాలా పట్టాలున్నాయనే లేక కోర్టుపాటివివిస్తరించగల జిరాయతీ ఖండిక లున్నాయనో వాటిని యథాతథంగా వుంచారు. అట్టి గ్రామాలనుండి ప్రభుత్వానికి భూమి శిస్తురాదు. గనుక ఆ గ్రామాలనుంచి వచ్చిన మరమ్మతు శాశ్వత ప్రభుత్వానికి లేదు. ఆ గ్రామాలపైన ధర్మాదాయ సేవాదాయ శాఖవారికి పెత్తనం అధికారం ఉన్నది గాని శాశ్వతనమ్మతం లేదు. సేవాదాయ సంస్థల అధికార్లు, అర్చకులు అంబారం (రాజభాగం) తీసుకొని పోతారే గాని నీటివసతి సంగతి వారికి పట్టదు. కొంటి యీ విషయాలన్నీ ప్రభుత్వం గమనించడం అవసరం."

సభలో శాసన సభ్యులు పోతుల గున్నయ్య, జి. ఎల్. నాయుడు గారలు ప్రసంగించారు.

కౌలుదారు కాదు ఇనాం రైతు

ఈ దిగువ తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు.

సాకరు ఇనాంలు మినహా మిగతా అన్నిరకాల ఇనాంలను, 'ఎస్టేటు' అన్న పదనిర్వచనం క్రిందకు తేచ్చి, వాటిని త్వరగా రద్దుచేసివేయాలి.

ఎస్టేటు భూముల చట్టంలో సెక్షన్ 3(7)ను, జమీందారీ రద్దు చట్టంలోని సెక్షన్ 3 (3) డిని సవరించి, ఇనాం రైతులకు రక్షణ కలిగించాలి."

"26-8-54 తేదీన, ఆంధ్ర గవర్నరు రైతుల రక్షణ కొరకు, జారీచేసిన ఆర్డినెన్సులో ఇనాం రైతు అనడానికిబదులు కౌలుదారు అనేపదం ప్రయోగించారు. శాశ్వత కుదీవరం హక్కులు కలిగియున్న ఇనాంరైతులకు అవకాశం వాటిల్లకుండా ఇనాం రద్దు బిల్లులో కౌలుదారు అను పదం ప్రయోగించక 'ఇనాంరైతు' అను పదము మాత్రమే ప్రభుత్వం ఉపయోగించాలి.

టెక్కలి తాలూకాలో కంట్రగడ, కొండభూపాలపురం, సంకటాపురం, మజ్జులింగపురం, సా త్రిపురం ఇనాం గ్రామాలకు శిస్తు తగ్గింపు పుచుట్టం వర్తింపులో ఎట్టి అన్యాయం జరిగినా తగిన దర్యాప్తు చేయడానికి ప్రభుత్వం పాతపట్నం, నరసన్నపేట, బ్రాహ్మణతర్ల, ఇచ్ఛాపురం శాసన సభ్యులతో ఒక అనధికార సంఘాన్ని నియమించాలి. ఆగ్రామాలు అజీతరగతికి చెందిన గ్రామాలుగా రద్దు చేయ్యేట్లుగా ఇనాం రద్దు చట్టాన్ని రూపొందించాలి.

1947 దగ్గిరలో, ఇనాం భూములనుండి తొలగింపబడిన రైతులకు తిరిగి వారి భూములు వారికి సంక్రమించే అవకాశం చట్టంలో కల్పించాలి.

జమీందారీ రద్దు చట్టంలో గల లోపాలు కారణంగా కోర్టులకు వెళ్లి, ఇనాందార్లు పొందిన డిక్రీలు, కొత్త చట్టం వచ్చేవరకూ, అమలు జరుగకుండా ప్రభుత్వం ఉత్తర్వులు చేయాలి.

ఆజంజాహి మిల్లు కార్మికసంఘం

వార్షిక సమావేశం

వరంగల్లు, ఆగస్టు 31: ఆజంజాహి మిల్లు కార్మిక సంఘ వార్షిక సమావేశం, నిన్న జి. రాధాకిషన్ గారి అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి అపిస్టాల సత్యనారాయణ రావుగారు సంఘ వార్షిక నివేదికను, సమర్పిస్తూ కార్మిక శ్రేయస్సుకై ఈ సంఘం చేసిన కృషిని సమీక్షించారు.

తరువాత అధ్యక్షులు రాధాకిషన్ గారు ఈ సంవత్సరం అధ్యక్షుడుగా ఎన్నికైన సుదర్శన్ గారిని అభినందిస్తూ అధ్యక్ష పదవిని ఒప్పగించారు. నూతన అధ్యక్షులు మాట్లాడుతూ తాము ఈ స్థానానికి భారత జాతీయ కార్మిక సంఘ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికైనందువల్ల, ఆ సంస్థ పద్ధతులలోనే తమ విగ్యుక్త ధర్మాలను నిర్వర్తించి, వివిధ కార్మిక క్షేమ అభివృద్ధి ఆశిస్తామన్నారు.

తరువాత గోవాలో పోర్చుగీసువారు సాగిస్తున్న దౌర్జన్యాలను ఖండిస్తూ, గోవా విషయంలో ప్రధాని నెహ్రూ అనుసరిస్తున్న విధానాలను బలపరుస్తూ సభవారు తీర్మానించారు. స్వ. వి

తిరుపతిలో కొళాయి పన్ను

ముప్పావలానుండి రూపాయికి హెచ్చింపు

తిరుపతి, సెప్టెంబరు 2: తిరుపతి పురపాలకసంఘం, మొన్న మంగళవారంనాడు, ఉపాధ్యక్షుడు బి. రఘునాథరెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై పట్టణంలో కొళాయిపన్నును ముప్పావలానుండి రూపాయకు హెచ్చిస్తూ తీర్మానంచేశారు. ప్రభుత్వం సూచన పురస్కరించుకొని పన్నును హెచ్చించారు. ఇది అక్టోబరు 1వ తేదీనుండి అమలులోకి వస్తుంది.

గంగమ్మగుడివద్దవున్న ఖాళీస్థలంలో 'ఆదివారం సంత' ఏర్పాటు చేయాలని కూడా తీర్మానించారు. ఇందుకు తగు చర్యలు తీసుకోవలసిందని కమిషనర్ ను కోరారు.

రెడ్ క్రాస్ సంస్థకు వందరూపాయలు విరాళం మంజూరుచేశారు.

(స్వ. వి.)

పంచాయితీలకు ఎన్నికలు

కర్నూలు, సెప్టెంబరు 2: స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టరు జనరల్ ఈ క్రింది పంచాయితీలలో అధ్యక్ష స్థానాలకూ, సభ్యత్వాలకూ ఎన్నికలు జరపాలని ఆదేశించారు, ఈయనే ఈ ఎన్నికలపై అధికారిగాకూడా వ్యవహరిస్తున్నారు.

అనంతపురంజిల్లా: బాడం, సులకనూరు, ఎనుములదొడ్డి, పులకుర్తి, మారవపల్లి అగ్రహారం, పోతుల నాగపల్లి, పెద్దవడుగూరు.

చిత్తూరుజిల్లా: వేపలాయి, సెడిగల్లు తిమ్మసముద్రం, దవరంబాకం.

గుంటూరుజిల్లా: కొండవీడు, జమ్ములవరం, పొందుగుల నిజాంపట్నం, చెరుకుపల్లి, సిరిపూడి, కూచినపూడి, నూతపల్లి, కోనేటిపురం.

నెల్లూరుజిల్లా: పరిసెర్లపాడు, తిరిమెర్ల, ఈశ్వరవాక, జమ్ములపాలెం, జలదంకి, గండవరం.

కర్నూలుజిల్లా: గోరకల్లు.

డాక్టరు పి. వెంకటరావు

కర్నూలు, సెప్టెంబరు 2: మద్రాసు వైద్యకళాశాలరసాయనిక శాస్త్ర అధ్యాపకులుగా పనిచేసి పదవీ విరమణచేసిన డాక్టరు పి. వెంకటరావుగారిని విశాఖపట్టణం వైద్యకళాశాలలో నియమించారు. వీరిని ఆంధ్రప్రభుత్వానికి రసాయనిక పరీక్షకులుగాకూడా నియమించారు.

కనిగిరి పంచాయతీ

కర్నూలు, సెప్టెంబరు 2: చిత్తూరుజిల్లా కనిగిరి పంచాయితీకి పూర్తికాలం పనిచేసే పద్ధతిలో కార్యనిర్వహణాధికారిని నియమించడం జరుగుతుంది.

ఆంధ్ర హైకోర్టు

సత్యనారాయణ రావుగారికి వీడ్కోలు

గుంటూరు, సెప్టెంబరు 2: న్యాయమూర్తి శ్రీ సత్యనారాయణరావుగారు భారత న్యాయశాస్త్ర పరిశీలన సంఘంలో సభ్యత్వం స్వీకరించడానికి బయలుదేరుతున్న సందర్భంలో కోర్టుహాలులో వీడ్కోలు సభ జరిగింది.

అడ్వొకేట్ జనరల్ వరదరాజాగారు సత్యనారాయణ రావుగారి ప్రతిభను ప్రశంసిస్తూ, ఆయన ఈ హైకోర్టులో న్యాయమూర్తి పదవి స్వీకరించడంవల్ల దీని విశిష్టత, ప్రతిష్ఠ ఇనుమడించినవన్నారు. ఈ కోర్టులో చేరుతుపోయినప్పటికి ఎన్ని బెంచీలో ఆయన త్వరత్వరగా పరిష్కరించారని, ఇప్పుడు ఈ న్యాయస్థానాన్ని వదలి వెళ్ళుతున్నందుకు విచారంగా వున్నా, ఆయన మరొక రంగంలో, ఒక ముఖ్యమైన బాధ్యతను స్వీకరించబోతున్నందుకు గర్విస్తున్నామనీ వరదరాజాగారు ప్రశంసించారు.

సత్యనారాయణరావుగారు ప్రత్యుత్తరం ఇలా అన్నారు: లోగడ నేను మద్రాసు హైకోర్టులో న్యాయమూర్తిగా పదవినుండి విరమించుకున్న సందర్భంలో, వరదరాజాగారు నన్ను అభినందిస్తూ నేను ఇంకా పెద్ద బాధ్యతలు నిర్వహించగలనని ఆశాభావం ఇచ్చారు. తిరిగి నన్ను అభినందించే అవకాశం ఒకటి లభిస్తుందని నేను అనుకోలేదు. ఇప్పుడు నాకు అత్యంత అభిమాన పాత్రమైన ఈ కోర్టుకలాపాలనుండి, మరొక రంగంలోకి ప్రవేశించబోతున్నాను. ఈ సందర్భంలో ఈ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చూపుతున్న కార్యదక్షత, ఆయన శక్తిసామర్థ్యాలూ ఎంతో ప్రశంసనీయమైనవి. కొద్దికాలంలోనే, ఆయన ఈ న్యాయస్థానాన్ని ఈ క్రమమైన పద్ధతులలో తీర్చిదిద్ది నడిపిస్తున్నారు. న్యాయమూర్తిగా ఆయన శక్తిసామర్థ్యాలను నేను ఎరుగుదును కాని, పరిపాలనా వ్యవహారాలనుకూడా ఆయన ఎంతో సామర్థ్యంతో నిర్వహించగలరని ఇప్పుడు గ్రహించాను. నా కార్యకలాపాలలో నాకు సహాయసహకారాలు ఇచ్చిన తోటి న్యాయమూర్తులకు నా అభినందనలు. కోర్టు సిబ్బంది, తమ విధ్యుక్తధర్మనిర్వహణలో చూపుతున్న కార్యదక్షతకు వారికి నా అభినందనలు."

సభ అనంతరం, న్యాయమూర్తులు పి. సత్యనారాయణరాజు, ఎ. వి. విశ్వనాథశాస్త్రి, ఎన్. డి. కృష్ణారావు ప్రభృతి న్యాయవాదులు హైకోర్టు సిబ్బంది, వక్కా సోమసుందరం, గుంటూరు న్యాయవాదసంఘ అధ్యక్షుడు. హనుమంతరావుగారలు, తదితర న్యాయవాదులు రైలుస్టేషనుకువెళ్లి సత్యనారాయణరావుగారికి వీడ్కోలు చెప్పారు.

ఆంధ్రరాష్ట్ర బాలభట సంఘ ఛీఫ్ కమీషనర్ ఎం. పి. పాయ్‌గారు మొన్న కృష్ణాజిల్లా బాలభట కేంద్రాన్ని సందర్శించారు.

కర్నూలు హిందీ విశారద విద్యాలయంలో ఆగస్టు 15 న, స్థానిక పరిపాలనమంత్రి. డా॥ నాగేశ్వరరావుగారు పతాకాన్ని ఆవిష్కరించారు. శాసనసభాధ్యక్షుడు కల్లూరి సుబ్బారావుగారు స్వాతంత్ర్యోత్సవ సభకు అధ్యక్షత వహించారు.

ఉభయమండల సంఘ కార్యాలయానికి చెరుకువాడ నరసింహం పంతులుగారు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. సభకు శాసనసభ ఉపాధ్యక్షుడు కల్లూరి సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు.

గుంటూరులోని యానాది బాలుల వసతిగృహాన్ని రాష్ట్ర సంక్షేమశాఖమంత్రి గోరు అచ్చన్నగారు ఆగస్టు 28 న సందర్శించారు.

శ్రీ గొల్లపాలెంలో దక్షిణ భారత హిందీప్రచార సభ పరీక్షలలో ఉత్తీర్ణులయిన 40 మందికి సర్టిఫికెట్ల ప్రదానోత్సవం ఆగస్టు 24 న జరిగింది. శాసనసభ్యుడు సిమ్మ జగన్నాథం, పురపాలకసంఘ అధ్యక్షుడు ఇప్పిలి లక్ష్మీనారాయణ, గజపతిరావు, చిలుకూరి వెంకటరావుగారలు హిందీ అధ్యాపకులు సభకు వచ్చారు.

ఆంధ్రరాష్ట్ర రాబడి పన్నుశాఖ మూడవ తరగతి ఉద్యోగుల మహాసభను, కమీషనర్ డి. ఎస్. మిశ్రాగారు మొన్న విజయవాడలో ప్రారంభించారు. మిశ్రా ప్రక్కనఉన్నవారు సభ అధ్యక్షులు వి. చలపతిరావుగారు.

ఆంధ్రరాష్ట్ర నిమ్న జాతుల శరద్ మహోత్సవం సంక్షేమమంత్రి గోరు అచ్చన్నగారు గుంటూరులో ఆగస్టు 28 న ప్రారంభోత్సవం చేశారు.

పేదలకు పంచిపెట్టే నిమిత్తం గుంటూరు క్రైస్తవ మఠాచార్యుడు పది వేల పౌనుల అమెరికా నెయ్యిని రోటరీ క్లబ్ వారికి ఇటీవల అందచేశారు. క్లబ్ అధ్యక్షుడు మృత్యుంజయరావుగారు, రెడ్‌క్రాస్ సంఘ కార్యదర్శిని డా॥ సుశీలాదేవి, పత్రికా రచయితల సంఘ కార్యదర్శి ఎ. సుబ్రహ్మణ్యం, డా॥ విమలాదేవిగారలు, ఇటీవల కాకాని అగ్ని ప్రమాదంలో నష్టపడ్డవారికి నెయ్యిని పంచిపెట్టారు.

విశ్వవిద్యాలయ అధ్యాపకుల జీతాల సవరణ

గ్రాంట్ల కమిషన్ సిఫార్సు

మైసూరు, సెప్టెంబరు 4: విశ్వవిద్యాలయాల్లోనూ, అనుబంధ కళాశాలల్లోనూ పనిచేసే ఉపాధ్యాయుల జీతాలను సవరించవలసిందని యూనివర్సిటీల గ్రాంట్ల కమిషన్ సిఫార్సు చేసిందని మైసూరు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ప్రొ॥ వి. ఎల్. డి. సూజా నేడిక్కడ తెలియజేశారు. కమిషన్ ఇటీవల ఇక్కడ జరిగిన 15 వ సమావేశంలో ఈ నిర్ణయం చేసిందనీ ఈ విషయమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకూ తెలియజేసిందనీ ప్రొ॥ డిసూజా తెలియజేశారు.

ఈ సవరణల వల్ల అయ్యే అదనపు ఖర్చులో కేంద్రప్రభుత్వం 4 వంతులు, రాష్ట్రప్రభుత్వాలు నాలుగు వంతులు భరించాలని గ్రాంట్లకమిషన్ సూచించింది. దీనిని రెండో పంచవర్ష ప్రణాళిక కాలంలో అమలుజరపాలని కూడా సూచించింది. సవరణలు 1956 ఏప్రిల్ 1 వ తేదీనుంచి అమల్లోకి రావాలనీ, దానివల్లనయ్యే అదనపు ఖర్చులను విశ్వవిద్యాలయాలు తనకు తెలియజేయాలనీ కూడా కమిషన్ నిర్ణయించింది. ఈ సవరణ అతి ప్రధాన విషయంగా పరిగణించాలని ఒక తీర్మానంలో ఉద్ఘాటించింది.

సవరణలు

గ్రాంట్ల కమిషన్ ప్రతిపాదించిన జీతాల పద్ధతులు ఈ కింది విధంగా ఉన్నవి. ఇవన్నీ కనీస జీతాలు మాత్రమే:— విశ్వవిద్యాలయాల్లో లెక్చరర్లకు రూ. 250/20/500, రీడర్లకు 500/25/800; ప్రొఫెసర్లకు 800/50/1250, తదితర తరగతి ఉపాధ్యాయుల్లో ఎవ్వరికీ కనీస జీతం రూ 150 కు తక్కువగా ఉండకూడదు.

అనుబంధ కళాశాలల్లో–ప్రిన్సిపాల్‌లకు 600/800, వివిధశాఖల అధిపతులకు 400/700; మొదటి తరగతి ఉపాధ్యాయులకు 300/500, రెండవతరగతి ఉపాధ్యాయులకు 200/400.

అనుబంధ కళాశాలోపాధ్యాయుల జీతాల సవరణవల్ల అయ్యే ఖర్చును కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సమానంగా భరించాలని ప్రతిపాదించబడ్డది. ఈ కళాశాలలమీద కమిషనుకు ప్రత్యక్షాధికారం లేనందువల్ల ఆయా ప్రభుత్వాలకు తెలియజేయబడ్డది.

పదేళ్లవరకూ ఇంగ్లీషులో బోధన

బొంబాయి విద్యావేత్తల సిఫారసు

బొంబాయి, సెప్టెంబరు 3: బొంబాయిలోని 25 కళాశాలల్లోను ఒచ్చే పదేళ్లవరకు ఇంగ్లీషుద్వారానే విద్యాబోధన జరగాలని బొంబాయి విశ్వవిద్యాలయం నియమించిన నిపుణుల సంఘం తాత్కాలికంగా సిఫార్సు చేసిందని అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది. 1965నుంచి హిందీలో బోధించాలని సూచించారట.

ఈనిపుణుల సంఘంలో 28 మంది సభ్యులున్నారు. జాన్ మత్తాయ్ దీనికి అధ్యక్షులు. నేను యీసంఘం ఆఖరుసారిగా సమావేశమైనపుడు ముసాయిదా నివేదికపై సంతకాలు చేశారు.

విశ్వవిద్యాలయం అకడమిక్ కౌన్సిల్ యీనెల 9న యీ నివేదికపై చర్చ జరుపుతుంది.

మరునాడు సిండికేటు కూడ చర్చిస్తుంది. నివేదికతోపాటు 1960 నుంచి చరిత్ర రాజకీయ శాస్త్రం, మొదలైన విజ్ఞాన శాస్త్రేతర సాహిత్య విషయాలు హిందీలో బోధించాలని ఇద్దరు సభ్యులు తెచ్చే సవరణలను కూడా చర్చిస్తారు.

ఈసెలవుభరులోగా విశ్వవిద్యాలయం తన ప్రకటన విడుదల చేస్తుంది. 25 కళాశాలల్లోను ఒక్క కళాశాల అధికారులు మాత్రమే ప్రాంతీయభాషను బోధనాభాషగా చేయాలని నిపుణుల సంఘానికి సూచించారట.

జెండాకోసం పదివేలమందిని చంపుతానని నెహ్రూ అనలేదు

శ్రమదానం వదలివచ్చి శ్రీ జైప్రకాశ్ తప్పు విమర్శలు చేస్తున్నాడని శ్రీ శీలభద్రయాజి

పాట్నా, సెప్టెంబరు 3: శ్రీ నెహ్రూ నియంతృత్వ లక్షణాలు ప్రదర్శించారని విమర్శించిన శ్రీ జయప్రకాశ్‌నారాయణ్, ఈ విధంగా హఠాత్తుగా రాజకీయ రంగంపై అవతరించడం కేవలం అవకాశవాద లక్షణమని ఏమాత్రం రాజకీయ పరిజ్ఞానం కలిగిన వారికి కూడా తెలిసిపోతున్నదని అఖిలభారత కాంగ్రెసు సంఘం సభ్యుడు శ్రీ శీలభద్రయాజీ నేడొక ప్రకటనలో విమర్శించారు.

శ్రీ జయప్రకాశ్ హఠాత్తుగా రాజకీయాలలో దిగడంలో ఆయన ఉద్దేశ్యం లోహియా తిరుగుబాటువల్ల దెబ్బతిన్న పార్టీని చక్కదిద్దుకోవడమూ, గతసారి జాతీయ ఎన్నికలలో, తన అనుయాయులను చిత్తుచేసిన బీహార్ పార్టీని పమ్ముచేయడానికి ప్రయత్నించడమూనని శ్రీ శీలభద్రయాజి ఆరోపించారు.

ప్రధాని నెహ్రూ పాట్నా ప్రసంగంపై శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చేసిన విమర్శనుగురించి ప్రస్తావిస్తూ "రాజకీయాలనోలికిరానని ప్రకటించి, తిరుకొచ్చిలో తోటి సోషలిస్టు నిరాయుధులపై కాల్పులు జరిపించినపుడు కూడా మౌనంగా ఊరుకున్న జయప్రకాశ్ ఇప్పుడు హఠాత్తుగా తన జీవనదాన వ్రతాన్ని వదలిపెట్టిపాట్నాకు వచ్చిగత్తి రాజకీయాలలో దిగడం ఎందుకు జరిగిందో దురూహ్యం. మొత్తంమీద, ఈ ధోరణిలో కమ్యూనిస్టులను మెచ్చుకోవడం చూస్తే, వచ్చే ఎన్నికలలో కాంగ్రెసును ప్రతిఘటించడానికి ఈయన కమ్యూనిస్టు పార్టీతో ఒప్పందం కుదుర్చు నేటట్లు కనబడుతున్నది" అన్నారు.

నెహ్రూ అన్న మాటలు

పాట్నా అల్లరుల సందర్భంలో శ్రీ నెహ్రూ అనినమాటలపై శ్రీ జయప్రకాశ్ విమర్శను ఖండిస్తూ శీలభద్రయాజి ఇలా అన్నారు: "పదివేలమందిని కాల్చి చంపవలసివచ్చినా, సరే గాని, జాతీయ పతాకానికి అవమానం జరుగనివ్వనని నెహ్రూ అన్నట్లుగా శ్రీ జయప్రకాశ్ తమ విమర్శలో పేర్కొన్నారు. నిజానికి, నెహ్రూ అన్నమాటలు ఇవి: "జాతీయ పతాకం ప్రతిష్ఠకోసం పదివేలమంది ప్రాణాలర్పించినా సరే, నేను లెక్కచేయను. పతాకానికిమాత్రం అవమానం జరుగరాదు" ఈమాటలు అన్న పంటనే గోవాలో సత్యాగ్రహం చేస్తున్న శ్రీమతి సుభద్రాభాయ్, పోర్చుగీసుల తుపాకిగుళ్లు తనను నేలకూల్చే వరకూ జాతీయపతాకాన్ని యెత్తి పట్టుకున్న సన్నివేశాన్ని ప్రస్తావించి, ఆమె అంతటి ఉజ్వలసాహసాన్ని ప్రదర్శించిన సమయంలో బీహారులో కొందరు ఆ పతాకాన్నే అవమానించారు — అని కూడా అన్నారు. శ్రీ నెహ్రూ అన్న మాటలకు, జయప్రకాశ్ నారాయణ్ తిరగవేసి, నెహ్రూ ప్రజలందరినీ వధిస్తానని బెదరించినట్లుగా పేర్కొని విమర్శించారు. ఇటువంటి మాటలు జయప్రకాశ్ నారాయణ్ వంటి వ్యక్తి అనతగినవి కావు."

బెంగాల్‌లో లోహియా పక్షం

కలకత్తా, సెప్టెంబరు 3: డా॥ లోహియా అనుయాయులయిన బెంగాల్ సోషలిస్టు లందరూ ఇవాళ ప్రజాసోషలిస్టు పార్టీతో సంబంధాలు తెగతెంపులు చేసుకొని 'సోషలిస్టు పార్టీ' (కలకత్తా) పేరిట కొత్తపార్టీ ఏర్పాటు చేసుకున్నారు. ఈ సంవత్సరాంతంలోగా డా॥ లోహియా నెలకొల్పదలచిన కొత్త అఖిలభారత పక్షంలో ఈ పార్టీ చేరిపోతుంది.

ఈ కొత్త పార్టీ స్థాపనకై జరిగిన సభకు 571 మంది వచ్చారు.

దేశంలోని సోషలిస్టులంతా ప్రజాసోషలిస్టు పార్టీని వదలివేసి, అఖిల భారత సోషలిస్టు పార్టీలో చేరడానికి ఏర్పాట్లు చేసుకోవాలని ఈ సభలో విజ్ఞప్తి చేశారు.

రష్యాలో అమెరికన్ కాంగ్రెస్ సభ్యులు

మాస్కో, సెప్టెంబర్ 2: రష్యాకు అమెరికన్ కాంగ్రెస్ సభ్యులు రావటం అంతకంతకూ పెరిగి పోతున్నది. ఈ వేళ సెనేట్ సభ్యుడు హెన్నింగ్స్, ప్రజాసభ సభ్యుడు హరోల్డు కోలేలు భార్యలతో సహా ఇక్కడికి వచ్చారు. సెనెటర్ కెఫావర్, ప్రజాసభ సభ్యుడు జాన్ రాబిన్సన్ నెలె వెల్లో లెనిన్‌గ్రాడ్‌నుంచి ఇక్కడికి రావలసివున్నది. పెర్నంలా డెమాక్రాట్లు. అమెరికా సుప్రీంకోర్టు న్యాయమూర్తి డగ్లస్ తన సహాయోద్యోగితో ప్రస్తుతం మాస్కోలోనే ఉన్నారు.

ఈజిప్టు ప్రధానితో బ్రిటిష్ రాయబారి గోష్ఠి

కయిరో, సెప్టెంబరు 2: ఇక్కడి బ్రిటిష్ రాయబారి సర్ హంఫ్రీ ట్రెవెల్యాన్ ఇవాళ ఈజిప్టు ప్రధాని నజీర్‌ను కలుసుకొని కొంతసేపు గోష్ఠి నెరపారు. ఇరుదేశాలకూ సామ్యంఉన్న వివిధ విషయాలపై వారు మాట్లాడుకున్నారు.

వరద బాధితులకు సహాయం

(1 వ పేజీ తరువాయి)

సత్యనారాయణగారు మంత్రికి స్వాగత వినతిపత్రం సమర్పించారు. నిడదవోలు హైస్కూలుకు భవనం కట్టించవలసిందిగా అభ్యర్థించారు.

మంత్రి ఇట్లా సమాధానంచెప్పారు: "ప్రజా సహకారం ఉంటేనే హైస్కూలు భవననిర్మాణం జరుగుతుంది. ప్రభుత్వం చేయగలిగిన సహాయంకురించి కృషిచేస్తాను. పరిపాలనా సౌలభ్యం కొరకైతే కొత్త తాలూకాలను ఏర్పాటుచేసే సూచన నాకు అంగీకారయోగ్యమే. నిడదవోలుతాలూకా ఏర్పాటు చేయించే విషయం ఆలోచిస్తాను. మీ ఇరుగు పొరుగు గ్రామాలలో వరదవల్ల నష్టపడినవారికి సహాయం చెయ్యండి."

అక్కడినుంచి ఎర్రకాలువవల్ల ఎక్కువగా నష్టపడిన గ్రామాలలో ఒకటైన శింగవరం గ్రామానికి వెళ్ళారు.

శింగవరం హరిజనవాడ

ఆ గ్రామంలోని హరిజనవాడ వరదవల్ల చాలా దెబ్బతిన్నది. మంత్రి దాదాపు ప్రతిఇంటికీవెళ్లి చూచారు. ఆయా కుటుంబాల అవసరాలను విడివిడిగా పరిశీలించి తగు సహాయం చేయవలసిందిగా అధికారులకు సూచించారు. ఆ గ్రామానికి సమీపంలో మెట్టప్రదేశంలో బంజరుభూమి ఉన్నది. అక్కడ హరిజనవాడ కడితే బాగుంటుందన్న ప్రతిపాదనను మంత్రిదృష్టికి తీసుకురాగా మంత్రి అందుకు అంగీకరించారు. ఆ స్థలాన్ని సేకరించి హరిజనులకు ఉచితంగా ఇవ్వవలసిందిగా జిల్లా కలెక్టరుకు సూచించారు.

చెరకు పంటకు సౌకర్యాలు

ఎర్రకాలువ వరదలవల్ల ఏటేట చాలా పంట నష్టమవుతున్నదనీ, ఒక్క చెరకుపంటమాత్రం నష్టమేమీ రాకుండా పెయ్యవచ్చుననీ, ఆ పంట పండిస్తే ప్రభుత్వం 20 రెట్లవరకూ జరిమానా విధిస్తున్నారనీ, ఈ యేడు సంభవించిన నష్టం దృష్ట్యా శింగవరం రైతులు జరిమానా చెల్లించవసరంలేకుండా చెరకు పంట వేసుకునే సౌకర్యం కలిపించమని రైతులు మంత్రిని అభ్యర్థించారు. ఆ విషయం పరిశీలిస్తానని మంత్రి వాగ్దానం చేశారు.

ఇంకా 3 అడుగుల నీళ్లు

అక్కడినుంచి మంత్రి కంసాలిపాలెం వెళ్ళారు. ఈ వరదవల్ల కంసాలిపాలెంగ్రామమే ఎక్కువ నష్టపడిందని చెప్పవచ్చు. ఇంకా అక్కడ రెండుమూడు అడుగుల నీళ్లున్నవి. మంత్రి చాలా ప్రయాసపడి ఆ గ్రామం చేరుకోగలిగారు. ఇంకొక చిక్కేమిటంటే బాట చాలా ఇరుకు. ఇరుప్రక్కలా సెట్లు, దోమలతో నిట్టపల్లాలు.

ఇండ్లలో చాలా భాగం దెబ్బతినిపోయినవి. అంతటువరదలోకూడా మంత్రి ఆ గ్రామమంతా కలయదిరిగి నష్టపడిన వారికి తగు సహాయం చేయవలసిందిగా అధికారులకు సూచించారు. ప్రభుత్వం చేయగలిగిన సహాయమంతా చేస్తారని పేదవారికి మంత్రి హామీ ఇచ్చారు.

ఇంతవరకూ జరిగిన సహాయం

ఈ వరదవల్ల ఈ ప్రాంతంలో నష్టపడినవారికి ఇంతవరకూ రూ 6 వేలు ఇచ్చారు. ఇంకా రూ 8 వేల సహాయం కావాలన్న దరఖాస్తులు పరిశీలనలో ఉన్నవి.

మంత్రి అక్కడినుంచి చెట్టిపేటకు వెళ్ళారు.

సహాయ సంఘాలు

వరదవల్ల నష్టపడిన వారికి సహాయం చేసే నిమిత్తం వివిధ గ్రామాలలోనూ శాఖ అధికారులతో రెవిన్యూ శాఖ అధికారులు, అనధికారులతో రెవిన్యూడివిజనల్ ఆఫీసరు సంఘాలను ఏర్పాటు చేశారు. నిడదవోలు తిరువీల్లాడు అజమాయిషీలో ఈ పని జరుగుతున్నది.

వరద బాధితుల సహాయానికి నిడదవోలు వాణిజ్యమండలి 20 బస్తాల బియ్యం ఇచ్చారు. నిడదవోలు పంచాయతీబోర్డు రూ 250, పి. ఎస్. ఆర్. వి. కె. రంగారావుగారు రూ 500 విరాళంగా ఇచ్చారు.

ఏజెన్సీప్రాంత పథకాలు

(1 వ పేజీ తరువాయి)

సాగులోకి రాగలవు. రూ 30 వేల ఖర్చుతో చిన్నమ్మ జిళ్లెరుకాలువను మరమ్మతు చేయిస్తే 100 ఎకరాల భూమి కొత్తగా సాగులోకి వస్తుంది. రూ 16 వేల ఖర్చులో పుల్లంగివాగు ఆనకట్ట కట్టించితే 80 ఎకరాలలో కొత్తగా సాగు జరుగుతుంది. రూ 12 వేల ఖర్చుతో పోచవరం చెరువును మరమ్మతు చెయిస్తే ఒకవంద ఎకరాల భూమి, కొత్తగా సాగులోకి వస్తుంది. పోటికుంట చెరువును రూ 1,05,000 ఖర్చుతో బాగుచేయిస్తే 150 ఎకరాలకూ నీరు అందుతది.

కె. ఐ. సింగ్‌కు నేపాల్ ప్రభుత్వ షరతులు

ఖాట్మండూ, సెప్టెంబరు 3: స్వదేశానికి రాగోరుతున్న నేపాల్ కమ్యూనిస్టు నాయకుడు డా॥ కె. ఐ. సింగ్, ఆయన అనుచరులు తాము దౌర్జన్య చర్యలు జరిపేది లేదనీ, దేశ శాసనాలకు బద్ధులై ఉంటామనీ లిఖిత పూర్వకంగా హామీ ఇవ్వాలని నేపాల్ రాజు మహేంద్ర కోరినట్లు తెలుస్తున్నది.

డా॥ సింగ్ తన 17 మంది అనుచరులతోనూ రాజుకు ఇవ్వవలసిన జవాబులను గురించి ఆలోచిస్తున్నారట.

Printed and Published for NageswaraRao Estates Ltd. by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St, Madras-1. Editor S. Sambhu Prasad